www.aakshitha.com

People's voice

# ఆక్షిత

AKSHITHA NATIONAL DAILY

జాతీయ దినపత్రిక

AKSHITHA TV

epaper.aakshitha.com

akshithanews akshithatelugudaily

మంగళవారం 15, జూలై 2025 | సంపుటి : 15 సంచిక : 251 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్



AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/AI | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure


## 3.10 కోట్ల మందికి

# సన్న బియ్యం

రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీతో పాటు, 26 లక్షల మంది పేర్లను రేషన్ కార్డులలో చేర్చడం ద్వారా 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం అందించనున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధి లోని తిరుమలగిరి మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, సన్న బియ్యంతో అన్నం పెట్టాలన్న ఆలోచన రాలేదని చెప్పారు.

- 5.61 లక్షల కొత్త కార్డులు
- పదేళ్లలో ఒక్కటివ్వలే
- రూ.21 వేల కోట్ల రుణమాఫీ
- 9 రోజుల్లో 9 వేల కోట్లు
- పేదల సంక్షేమమే లక్ష్యం
- సీఎం రేవంత్ రెడ్డి



వివరాలు 2లో..







# కాలంకాదు.. కాంగ్రెస్ కాటేస్తోంది

- కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్ర నిర్లక్ష్యం
- రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
- ఎక్స్ వేదికగా కేటీఆర్ ఘాటు విమర్శలు

2

# నాడు కడుతుంటే అడ్డుకోలే

- ఏపి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు
- వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ లక్ష్యం
- పాలేర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి, పొంగులేటి



వార్త 2లో

# అర్హులకు ఆహార భద్రత

కొత్త రేషన్ కార్డుల పంపిణీపై సిఎం ట్వీట్

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది.



వార్త 2లో



# కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

- ఆమె మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలి
- మండలి ఛైర్మన్ గుత్తాకు తీన్మార్ మల్లన్న వినతిపత్రం

2



# రామోజీ ఫిల్మ్ సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ

ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్




2

# మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం: బిజెపి

**నల్లగొండ, అక్షిత ప్రతినిధి :**

మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. బిసి రిజర్వేషన్లలో ముస్లింలను చేర్చడాన్ని అంగీకరించబోమన్నారు. భారత్ లోనే కాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లాలో కుటుంబ పాలన నడుస్తోందని రామచందర్ రావు ఆరోపించారు. కుటుంబ పాలనను పారదోలి మోదీ డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తున్నదని ధీమా వ్యక్తం చేశారు. మొదట యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ వెళ్లారు. అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లాలో పర్యటించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లకు తను వ్యతిరేకం కాదని, మత పరమైన రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమని రామచందర్ రావు అన్నారు.



# పోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్యం

అంగన్వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తాం

మహిళా శిశు సంక్షేమ శాఖ సమావేశంలో మంత్రి సీతక్క

8

# కాలంకాదు..కాంగ్రెస్ కాటేస్తోంది

### కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్ర నిర్లక్ష్యం

### రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం

### ఎక్స్ వేదికగా కేటీఆర్ ఘాటు విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని బిఆర్ఎస్ నేత కెటిఆర్ మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ ఫైర్ అయ్యారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్షయం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు. దశాబ్దాల పాలనలో దండగ చేసిన వ్యవసాయాన్ని దశాబ్ద బీఆర్ఎస్ పాలనలో పండగ చేస్తే .. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి దండగ చేశారు. కానీ పండగల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఊరేగుతున్నది. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టు-కు చేరాయి. కానీ నేడు మేడిగడ్డ మరమ్మతులు చేయకుండా, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసి సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వ్యవసాయంపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు శిక్ష వేస్తున్నది. కాంగ్రెస్ కుట్రలను చేధిస్తాం. తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతాం' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# అర్హులకు ఆహార భద్రత

### కొత్త రేషన్ కార్డుల పంపిణీపై సిఎం ట్వీట్

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. సన్నబియంయం పంపిణీతో తెలంగాణ పల్లెల్లోని రేషన్ షాపుల వద్ద సందడి సంతరించుకుంది. కొత్త రేషన్ కార్డుల కోసంపేదవాడి పదేళ్ల ఎదురు చూపులు నేడు ఫలించబోతున్నాయి. రాష్ట్రంలో 5.61 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు, 3.10 కోట్ల మందికి ఆహార భద్రత, ఒక్కొక్కరికి ఆరు కేజీల ఉచిత సన్నబియ్యం. ఇదీ పేదల సంక్షేమం పట్ల మా వజ్ర సంకల్పం అని పేర్కొన్నారు. అలాగే ఉజ్వల తెలంగాణ భవితే లక్ష్యం గా రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం తమ ప్రభుత్వం చేస్తోన్న యజ్ఞం దిగ్విజయం అయ్యేలా ఆశీర్వదించమని ఉజ్జయిని మహంకాళిని మనసారా కోరుకున్నంట్లు మరో ట్వీట్‌లో సీఎం పేర్కొన్నారు.

# రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ

### ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం-పార్ట్1' చిత్రీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని రూపొందిస్తోంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ రాష్ట్రానికి గర్వకారణం. రామోజీరావు ఫిల్మ్‌సిటీ-ని అద్భుతంగా నిర్మించారు. నేను యూనివర్సల్ స్టూడియో చూడలేదు. రామోజీ ఫిల్మ్‌సిటీ-.. దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో. ఇది తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా. శ్రీమద్భాగవతం సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు మూవీ టీమ్‌ను అభినందిస్తున్నా. నలభయేళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైంది. కొవిడ్ సమయంలో మళ్లీ ఆ సీరియన్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృష్టించింది. 2035లోపు తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఉండేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దీనికోసం 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకుంటు-న్నాం. ఇందులో సినీ రంగానికి ప్రత్యేక చాప్టర్ ఉంటు-ంది. నాడు రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ ఎంత పాపులర్ అయిందో.. 'శ్రీమద్భాగవతం పార్ట్-1' కూడా అంత హిట్ అవ్వాలని కోరుకుంటున్నట్లు రేవంత్‌రెడ్డి అన్నారు.

# కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

### ఆమె మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలి

### మండలి ఛైర్మన్ గుత్తాకు తీన్మార్ మల్లన్న వినతిపత్రం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమర్థించుకున్నారు. 2017 తెలుగు మహాసభల సందర్భంగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఒక పుస్తకం ప్రచురించిందని.. ఆ పుస్తకానికి ముందుమాట రాసింది కేసీఆరేనని గుర్తుచేశారు. ఆ పుస్తకంలో 'మంచం పొత్తు - కంచం పొత్తు' అని ఉంటుందని చెప్పుకొచ్చారు . తెలుగు వ్యాకరణ భాషపై తనకు పట్టు- ఉందని ఉద్ఘాటించారు తీన్మార్ మల్లన్న. ఏ పదాలు వాడాలి, ఏ పదం వాడకూడదనేది తనకు తెలుసునని నొక్కిచెప్పారు. 'కంచం పొత్తు - మంచం పొత్తు' అంటే బీసీల భాషలో వియ్యం పొత్తు అనే అర్థం వస్తోందని గుర్తుచేశారు. వాళ్ల భాషలో 'మంచం పొత్తు' అంటే ఏంటో తనకు తెలియదని విమర్శించారు. సోమవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని తీన్మార్ మల్లన్న కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల ఉద్యమాన్ని ఆపాలనే కవిత కుట్ర చేస్తున్నారని తీన్మార్ మల్లన్న ధ్వజమెత్తారు. దొరసానికి బీసీల భాష ఏం తెలుసని కవితని పరోక్షంగా విమర్శించారు. కవిత, ఆమె ప్రేరేపిత గుండాలు చేసిన అరాచకంపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశానని తెలిపారు. కవిత మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కవితపై విచారణ చేస్తామని గుత్తా సుఖేందర్‌రెడ్డి తనకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కవిత బీసీ వాదంపై దాడి చేస్తోందని ఆక్షేపించారు. కవితకి అధికారం పోయినా అహంకారం తగ్గడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కవిత చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కాదా అని తీన్మార్ మల్లన్న ప్రశ్నల వర్షం కురిపించారు.

## మహిళా పేషెంట్ పట్ల అసభ్య ప్రవర్తన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ విద్యానగర్ లోని ఆంధ్ర మహిళా సభ ఆసుపత్రిలో దారుణం వెలుగుచూసింది. ఓ వార్డ్ బాయ్ మహిళా పేషెంట్ పై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స కోసం వచ్చిన ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. అసభ్య ప్రవర్తనతో మహిళా పేషంట్ కేకలు వేసింది. మహిళా పేషంట్ అరుపులతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. అక్కడే ఉన్న బాధితురాలి కుటుంబ సభ్యులు వార్డ్ బాయ్ ని చితకబాదారు. అనంతరం నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు- తెలిపారు. అసభ్యంగా ప్రవర్తించిన వార్డుబాయ్ ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# నాడు కడుతుంటే అడ్డుకోలే

### ఏపి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు

### వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

### పాలేర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి, పొంగులేటి







**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీ-ఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టు-బడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు- ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు-, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు-కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు-కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ధోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని అన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరువిడుదల చేస్తామని తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తున్నామని, రైతుభరోసా రైతులకు ఎకరాలకు రూ.12 వేలు అందించామని, రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- జమ చేశామని చెప్పారు. సన్న ధాన్యానికి క్వింటాళ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా బోనస్ ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# 3.10 కోట్ల మందికి సన్న బియ్యం

### 5.61 లక్షల కొత్త కార్డులు

### పదేళ్లలో ఒక్కటివ్వలే

### రూ.21 వేల కోట్ల రుణమాఫీ

### 9 రోజుల్లో 9 వేల కోట్లు

### పేదల సంక్షేమమే లక్ష్యం

### సీఎం రేవంత్ రెడ్డి

**తిరుమలగిరి/అక్షిత ప్రత్యేక ప్రతినిధి :**



రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీతో పాటు, 26 లక్షల మంది పేర్లను రేషన్ కార్డులలో చేర్చడం ద్వారా 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం అందించనున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, సన్న బియ్యంతో అన్నం పెట్టాలన్న ఆలోచన రాలేదని చెప్పారు. 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని, 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసాని ఇచ్చి రైతుల ఖాతాలో జమ చేసామని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు, 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. మహిళా సాధికారతలో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాలలోని ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు ఇస్తున్నామని ,21 వేల కోట్ల రూపాయలను జీరో వడ్డీతో బ్యాక్ రుణాలు ఇప్పించామని, 6500 కోట్ల రూపాయల ఉచిత బస్సు ప్రయాణానికి ఆడబిడ్డ కానుకగా ఇచ్చామని ,600 బస్సులను కొనుగోలు చేసి మహిళాల ద్వారా ఆర్టీసీకి కిరాయికి ఇప్పించేలా వారిని యజమానులను చేసామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడమే కాకుండా, మహిళల ద్వారానే సోలార్ విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేసే విధంగా 1000 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు ఆడబిడ్డలకి ఇచ్చి కోటీశ్వరులు చేయనున్నామని, జిల్లా కేంద్రాల్లో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు నడిపించి రిలయన్స్ అంబానీ లాగా పోటీపడేలామని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పాఠశాలలకు కూరగాయలు, వంట సరుకులు అందించే పనులను విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనులను వారికే అప్పగించామని, ఉపాధ్యాయుల హాజరును తీసుకునే పనిని కూడా వారికి అప్పగించమన్నారు. రెండున్నర సంవత్సరాలు పూర్తయ్యే లోపు లక్ష మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి. వెల్లడించారు. తుంగతుర్తి నియోజకవర్గానికి దేవాదుల ద్వారా గోదావరి జిల్లాలు తీసుకువచ్చి సస్యశ్యామలం చేస్తామని, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బున్యాధి గాని కాలువలను పూర్తి చేస్తామని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు రానున్నాయని, తమ ప్రభుత్వం దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఏకైక రాష్ట్రమని, 100 ఏండ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో జనగణన, కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రతిష్టాత్మకమైన సన్న బియ్యం పథకంతో పాటు, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషమని అన్నారు. గత పదేళ్లలో ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని,తాము 80% జనాభాకి సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్నామని అన్నారు. దేవాదుల ప్యాకేజీ- 6 పనులు ఆగిపోయాయని, తుంగతుర్తి, పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్,వర్ధన్నపేట నియోజకవర్గాలకు 200 కోట్లు మంజూరు చేయాలని కోరారు. కేతిరెడ్డి ఫీడర్ ఛానల్ పూర్తికి నిధులు మంజూరు చేయాలని, రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో గత వానాకాలం ,యాసంగి సీజన్లో కలిపి రెండు కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించామని, నీటిపారుదల విషయంలో తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ,రాష్ట్ర ఎస్సీ,, ఎస్టీ,మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల పంపిణీ తో పేదల కళ్ళల్లో సంతోషం కనబడుతున్నదని, బీసీలకు 42% రిజర్వేషన్, ఎస్సీల వర్గీకరణ ,సన్న బియ్యం పంపిణీ, 60 వేల మందికి కొత్త ఉద్యోగాలు కల్పన వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం రైతాంగ పోరాటానికి ,రజాకార్ల వ్యతిరేక పోరాటానికి అడ్డా అని,తుంగతుర్తిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, బిక్కేరు వాగుకు బ్రిడ్జి మంజూరు చేశామని, అడ్డగూడూరు బోల్లోని గూడెం రహదారిని మంజూరు చేసామని తెలిపారు .12000 కోట్లతో హ్యామ్ రోడ్లు, 17వేల కోట్లతో పంచాయతీరాజ్ రహదారులను మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి హ్యామ్ విధానంలో నిర్మించేలా చేపట్టనున్నామని మంత్రి తెలిపారు. శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మాట్లాడుతూ 13 గ్రామాలకు ఎస్సారెస్పీ దేవాదుల ద్వారా సాగునీరు ఇవ్వాలని, అలాగే ఎస్ఆర్ఎస్పీ ద్వారా చెరువులకు నీరు వెళ్లేందుకు కాలువలు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అంతేకాక 49 కోట్ల 50 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళలకు అందజేశారు.

అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ 1170.00 లక్షలతో 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించనున్న గోదాంకు,నాగారంలో 11.25 కోట్లతో నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలకు, అడ్డ గూడూరులో 11.25 కోట్లతో నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలకు, 5.30 కోట్ల విద్యా శాఖ నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, , ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డోర్నకల్ శాసనసభ్యులు డిప్యూటీ స్పీకర్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్, పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి, శంకర్ నాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# కన జీవ శాస్త్ర పుస్తక ఆవిష్కరణ

## డిగ్రీ పీజీ చదువుకునే విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది

## నెట్ సెట్ ప్రిపేర్ అయ్యేవారికి మేదస్సు పెంచడానికి పుస్తకం ఉపయుక్తంగా ఉంటుంది




**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్, దేశాయిపేట లో సోమవారం చందా కాంతయ్య మెమోరియల్ ప్రభుత్వ కళాశాల లో వృక్షశాస్త్ర విభాగం సంబంధించి 'కన జీవశాస్త్రము' పుస్తకాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ధర్మారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కే ఎల్ వి ప్రసాద్ రావు, డాక్టర్ పోతరాజు,డాక్టర్ మాదాసి అభినేష్ లు పుస్తకాన్ని రచించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ పుస్తకం సి ఎస్ ఐ ఆర్ – నెట్,సెట్ వంటి పోటీ పరీక్షలకు, డిగ్రీ, పీజీ జీవశాస్త్ర విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ పుస్తకాన్ని సి కె ఎం కళాశాల లైబ్రరీలో ఉంచామన్నారు.కళాశాల డిగ్రీ విద్యార్థులకు ఉపయోగపడేలా వీటి సంఖ్య పెంచి ఈ పుస్తకాలు అందుబాటులో ఉంచుతామన్నారు. కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు రచించడం కళాశాలకు ఎంతో గర్వకారనమన్నారు.ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, లైబ్రేరియన్ అనిల్, ఆయేషా వివిధ విభాగాలకు చెందినటువంటి గెస్ట్ అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ఈ పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా విద్యాసమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన పి.డి.ఎస్.యు.



**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

వనపర్తి జిల్లాలో విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలపై ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. పవన్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో విద్యా రంగంలోని సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వారు పేర్కొన్న ప్రధాన అంశాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీ గోడలు, మహిళా–పురుషులకి విడివిడిగా శౌచాలయాలు, త్రాగునీటి సదుపాయం, విద్యుత్ మరియు డెస్కులు, బల్లలు వంటి మౌలిక వసతుల కల్పన కోరారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేసి, అవి ప్రభుత్వ నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.పాఠశాలల్లో అధిక ధరలకు పుస్తకాలు, బ్యాగులు, బెల్టులు లాంటి వస్తువుల అమ్మకాన్ని నియంత్రించాలని, తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. అనుమతులు లేకుండా అకాడమీ పేరుతో నడుస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం తక్షణమే చేపట్టాలని, సంక్షేమ హాస్టళ్లను అద్దె భవనాల నుండి శాశ్వత భవనాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. హాస్టళ్లలో పౌష్టికాహారం, ఆరోగ్యవంతమైన వాతావరణం, మానసిక మద్దతు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.అలాగే కళాశాల స్థాయిలో విద్యార్థులకు కెరీర్ మార్గదర్శనం, ఉద్యోగావకాశాలు, టెక్నికల్ స్కిల్స్ ట్రైనింగ్ లాంటి కార్యక్రవ ాలను ప్రారంభించాలని, జిల్లా కేంద్రంలో చదువుకోడానికి గ్రంథాలయాలు, ఇంటర్నెట్ సెంటర్లు, చదువు గదులు ఏర్పాటు చేయాలని సూచించారు.దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాలని వారు వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివ, అనిల్, నాగరాజు, నిఖిల్, రాజు తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# రామన్నగట్టు రిజర్వాయర్ పనులు ప్రారంభించకపోతే రైతులతో ఆందోళన : నిరంజన్ రెడ్డి

### నిధులున్నా పనులు ఆరంభించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం

### కాంగ్రెస్ హామీలపై విరుచుకుపడ్డ మాజీ మంత్రి

### బిఆర్ఎస్ పార్టీలోకి 40 మంది

### కాంగ్రెస్ కార్యకర్తల చేరిక

### బిఆర్ఎస్ లోకి వచ్చాం:

### కొత్తగా చేరిన నాయకులు

**వనపర్తి అక్షిత ప్రతినిధి.**

వనపర్తి మండలం కాశీనగర్ ఎర్రగట్టు తండాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 40మంది కార్యకర్తలు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాన్ని ఏం.నరసింహ, నీలేశ్వర్ నాయకత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి ఓటు వేసిన తమకు ఇప్పుడు తీవ్ర నిరాశ కలుగుతోందని, సంక్షేమ పథకాలకు కోతలు, రామన్నగట్టు రిజర్వాయర్ పనులలో నిర్లక్ష్యం వల్లే తమకు అభివృద్ధి అవసరమైన ఈ సమయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, కాసీనగర్ పరిసర తండాల్లో సాగునీటి కోసం ఎదురవుతున్న కష్టాలపై స్పందించిన తనద్వారా 2023 అక్టోబర్ 3న రూ.50 కోట్లు రిజర్వాయర్ నిర్మాణానికి మంజూరు చేయించామని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణ పనులపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అలాగే కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు చేస్తూ %–% రైతు భరోసా, రైతు భీమా, రుణమాఫీ, ధాన్యంపై బోనస్ వంటి పథకాలను కట్ చేశారని పేర్కొన్నారు. కె.సి.ఆర్ హయాంలో 11 విడతల్లో రైతు బంధు ద్వారా రూ.72,815 కోట్లు చెల్లించామని, కాంగ్రెస్ పార్టీ ఎకరానికి 15 వేలు ఇస్తామని మోసం చేసిందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ యువతకు 2 లక్షల ఉద్యోగాలు, మహిళలకు రూ.2500, తులం బంగారం, ఆసరా పెన్షన్లను రూ.4000గా పెంచుతామని ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్



నందిమల్ల అశోక్, ఎస్.టి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, ధర్మా నాయక్, గోపాల్ నాయక్, రవిప్రకాశ్ రెడ్డి, మాధవ్ రెడ్డి, నరేష్, ఏర్వ. సాయి ప్రసాద్, మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్‌పూర్ నరసింహ, ప్రేమ్ నాథ్ రెడ్డి, చిట్యాల రాము, సక్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అర్చకులు ఉమా మహేశ్వరచార్యకి ఘనంగా సన్మానం

### –ఘనంగా సన్మానించిన బీసీ నేత కృష్ణమాచారి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం బైపాస్ రోడ్డు ఎంబి గార్డెన్ పక్కన గల శివాలయంలో అర్చకులు బ్రహ్మ శ్రీ సత్తెనపల్లి ఉమామహేశ్వరచార్య వారికి చెన్నై యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ వచ్చిన సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి వారి దంపతులను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మోడేపల్లి మాట్లాడుతూ మున్ముందు వారికి ఇంకా ఎన్నో అవార్డులు అందుకోవాలని వారు చేసే సేవా కార్యక్రమాల్లో ఆ భగవంతుడు తోడు ఉండాలని వారి కుటుంబాన్ని ఆ పరమేశ్వరుని ఆశీసులు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నలమాస సుగుణ ఖమ్మం టౌన్ అధ్యక్షులు గద్ద వెంకట్రామయ్య నగర ప్రధాన కార్యదర్శ కేతనబోయిన నాగేశ్వరరావు రంగు రమేష్ గుగ్గిల్ల సంతోష్ సత్తెనపల్లి రమాదేవి పాల్గున్నారు.అందరి సమక్షంలో ఉమామహేశ్వర దంపతులకు సన్మాన కార్యక్రమం జరిగింది. గత పది సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాల ద్వారా తెలంగాణ కార్యక్రమం ఉచిత వివాహాల కార్యక్రమం సేవా కార్యక్రమాల ద్వారా ఈ డాక్టరేట్ రావటం జరుగిందని అన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### –శ్రీకాంతా చారి తల్లి కాసోజు శంకరమ్మ

### –ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### –రాష్ట్ర కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించిన తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల సోమయ్య

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీ యూజేఏసీ) రాష్ట్ర నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. హైద్రాబాద్ లోని అసెంబ్లీ ఎదుట ఉన్న అమర వీరుల స్థూపం వద్ద నూతన కమిటీతో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కమిటీకి గౌరవ సలహాదారులుగా తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ తొలి అమరుడు శ్రీకాంతా చారి తల్లి కసోజు శంకరమ్మ అన్వర్ పటేల్ లను సలహాదారులుగా నియమించారు.ఈ రాష్ట్ర కమిటీ ఛైర్మెన్ గా సుల్తాన్ యాదగిరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బత్తుల సోమయ్య మరొక ప్రధాన కార్యదర్శిగా సంగిశెట్టి క్రిస్టొఫర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సయ్యద్ రసీద్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ గా పాలకుర్తి కృష్ణ, కోయ వెంకట నారాయణ తునికిపాటి చారి, అన్నిజిల్లాల నుంచి మరో పది మందిని ఎన్నుకున్నారు.మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా కోతి మాధవి రెడ్డి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా డోలక్ యాదగిరి ప్రధాన కార్యదర్శిగా షేక్ పక్రుద్దీన్ కార్యదర్శులుగా అంబాల రామారావు అంగిడి బిక్షం కొత్త వెంకట రెడ్డి ఉల్లంగి పద్మ, షేక్ అబ్జల్ ఉల్లోజు వెంకన్న రామాంజనేయులు జంపని అంజయ్య బొల్లికొండ పాపయ్య కుక్క సత్యం వడిత్యా రాజేష్ నాయక్ చెరుకూరి శ్రీలక్ష్మి, కాలింగ్ గురువయ్య మందడి వెంకటేశ్వర్లు కుర్రి ముత్తయ్య తదితరులను రాష్ట్ర కమిటీకి తీసుకున్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో వీరులు బలయ్యారని వారి ప్రాణత్యాగాలు పాలకులకు కానరావడం లేదా అని అన్నారు. చేతికందిన బిడ్డలు ప్రాణాలు కోల్పోయి దిక్కులేని స్థితిలో ఉన్న తల్లిదండ్రులకు పట్టెడు మెతుకులు దొరకడం లేదనీ సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు.రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన స్వతంత్ర సమరయోధులను సత్కరించుకున్న దేశం మనదని స్వరాష్ట్ర సాధన కోసం చేసిన ప్రాణ త్యాగాలు సరిపోవా..? అని సాధించుకున్న తెలంగాణలో కూడా ఇంకా ప్రాణ త్యాగాలు చేయాలా అని ప్రశ్నించారు.కత్తి మనవాడి చేతిలో ఉంటది కానీ ఆంధ్రా వాడు వచ్చి పొడిచిపోతాడు అన్న చందంగా మిగులు బడ్జెట్ ఉన్న మన రాష్ట్రాన్ని కేసీఆర్ ఆగం చేసిండని కాళేశ్వరం సంగతి కూడా అంతే జరిగిందని డబ్బు మనదైతే ఆంధ్రా కాంట్రాక్టర్ వచ్చి మొత్తం కూలిపోయేలా కట్టి పోయారని సోమయ్య ఆరోపించారు.కేసిఆర్ పైన వచ్చిన వ్యతిరేకత కారణంగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే రేవంత్ రెడ్డి వచ్చి తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలను మార్చేశారని తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ముక్కలు చెక్కలు చేశారని రానున్నరోజుల్లో ముసి సుందరీకరణ కోసం చేయనున్న పనులను ఆంధ్రా కాంట్రాక్టర్లకు ఇచ్చి ఆగం చేయడని గ్యారంటీ ఉందా? అని బత్తుల సోమయ్య ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. పక్కనే ఉన్న జార?ండ్ రాష్ట్రంలో పోరాడిన కుటుంబాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేశారని స్వరాష్ట్రం సాధించుకుని 12 ఏళ్లు కావస్తున్నా ఉద్యమకారుల కన్నీళ్లు తూడిచిన పాపాన పోలేదని సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల తల్లిదండ్రుల ఆక్రందన పాలకులకు వినిపించడం లేదా? అని ప్రశ్నించారు. మేము మీ ఆస్థులేమన్నా అడుగుతున్నామా..? మా హక్కులే కదా అడిగేది అని బత్తుల అన్నారు. మీరు వృథా చేస్తున్న ప్రజాధనంతో పోల్చుకుంటే మాకు కేటాయించాల్సిన బడ్జెట్ ఎంత? అని అన్నారు. ఉద్యమ కారులంటే ఎంత చులకనగా చూస్తున్నారని గడ్డిపోచల్లా తీసిపారేయకండని గడ్డిపోచలన్నీ ఏకమైతే ఏం జరుగుతుందో చూపిస్తామని ఈ సందర్భంగా సోమయ్య హెచ్చరించారు. సామరస్యంగా సౌమ్యంగా అడుగుతున్నాం. ఇప్పటికైనా ఓ ప్రకటన చేయాలని ఇప్పటిదాకా సంయమనం పాటించామని తెలంగాణ ప్రజల ఓపిక నశిస్తే ఏమి జరిగిందో ఎలా తిరుగుబాటు చేశారో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని బత్తుల సోమయ్య హితవు పలికారు.



# ఎంపీ మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.



**వనపర్తి అక్షిత ప్రతినిధి**

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డా. మల్లురవి పుట్టినరోజు సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎంపీ నివాసంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా మల్లురవి వ్యక్తిత్వాన్ని ప్రశంసించిన మేఘారెడ్డి, ఆయన ఉన్నత విద్యావంతుడు, పిలిస్తే పలికే ప్రజానేతగా నిరుపేదల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని అన్నారు. క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా, పార్లమెంట్‌లో ప్రజాప్రయోజనాలను అగ్రస్థానంలో ఉంచి పనిచేస్తున్న ఆయనకు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, పెబ్బేరు మండల నాయకులు రంజిత్ కుమార్, యాపర్ల రామిరెడ్డి, పెద్దమందడి మహేష్ కుమార్ సహా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల చేయాలి.

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

1500 క్యూసెక్కులు నీరు విడుదల చేయడం వల్ల చివరి భూములకు నీరు అందదు.రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా సాగర్ ఎడమ కాలవ ఆయకట్టు రైతా%శీ%గానికి నీటి విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో తాసిల్దార్ కార్యాలయం ముందు నీటి విడుదలను డిమాండ్ చేస్తూ రైతు సంఘం మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుతం సాగరు నీటి మట్టం 550 అడుగులకు పైగా ఉన్నదని గత దశాబ్ద



కాలంలో ఎన్నడూ లేని విధంగా జూలై నెలలోనే ఐదువందల యాభై అడుగులు నీరు చేరడం పట్ల ఆయన హర్ష వ్యక్తం చేస్తూ,ఆయకట్టు పరిధిలో రైతాంగం వరి, నారు మళ్ళ సిద్ధం చేసుకున్నారని, అయితే గత వారం రోజులుగా తీవ్రమైన ఎండలతో నారుమళ్లు ఎండిపోతున్నాయని, వాటి రక్షణ కోసం నీటి విడుదల ఎంతో అవసరంగా భావించి ప్రభుత్వం తక్షణమే నీటి విడుదల చేయాలని, కేవలం 1500 క్యూసెక్కులు కాకుండా, ఎక్కువ పరిమాణంలో నీళ్లు విడుదల చేయాలన్నారు. చివరి భూములు కూడా నీరు అందాలంటే కనీసం 5000 తీసుకొని విడుదల చేయాలని, ఈ సీజన్లో యూరియా కొరత ఉన్నట్లుగా రైతాంగం ఆందోళన చెందుతున్న విషయాన్ని వ్యవసాయ అధికారులు గమనించి, యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టాలని బ్లాక్ మార్కెట్కు తరలకుండా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉన్నదని, అధిక రేట్లకు యూరియా విక్రయిస్తున్న డీలర్లపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతు సంఘం మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాసరెడ్డి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యల్ల బోయిన సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నల్ల మేకల వెంకన్న, పంగా నరసింహారావు,మాలోతు మంగత జక్కుల అంజయ్య,మాతంగి రామకృష్ణ, పులిగిల్ల మునెయ్య పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

**గ్రామీణ భారతంలో కుల, మత, లింగ బేధం లేకుండా అన్ని రకాల ప్రజలకు వారి జీవన హక్కులను బలోపేతం చేయడానికి 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (దాన్ని నరేగా అని కూడా పిలుస్తున్నారు) పార్లమెంటులో ఆమోదించబడి చట్టంగా తయారైంది. మొట్టమొదటి యుపిఏ ప్రభుత్వ కాలంలో వామపక్షాల సంపూర్ణ మద్దతుతో రూపొందించబడింది. 2014లో బిజెపి కేంద్రంలో అధికారం చేజిక్కించుకోగానే ఉపాధి చట్టానికి తూట్లు పొడవడం మొదలు పెట్టి దాని స్ఫూర్తిని నాశనం చేయడానికి చర్యలు చేపట్టింది. పార్లమెంటులో తయారైన శాసనానికి ఏ విధమైన చర్చ లేకుండా దానికి మార్పులు చేయడం ద్వారాచట్టం స్ఫూర్తినేకాక భారత ప్రజాస్వామ్య స్ఫూర్తిపై కూడా ఆ పార్టీ దాడి చేయడం ప్రారంభించింది.**

# కూలీలకు ఉపాధి భరోసా



అధికారంలోనికి వచ్చిన నాటి నుండి బిజెపి ఉపాధి హామీ చట్టం స్ఫూర్తిని నీరుగార్చడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నది.మొదటిది: మొట్టమొదట పథకం ప్రవేశ పెట్టినపుడు కేంద్ర బడ్జెట్లో నాలుగు శాతం నిధులు అంటే 2.5 లక్షల కోట్లు కేటాయించగా తర్వాత వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేవలం 1.37 శాతం (రూ.86 వేల కోట్లు) మాత్రమే కేటాయించింది. అంతేకాక గతేడాది కేటాయింపుల కంటే ఈ సంవత్సరపు కేటాయింపులు పెరగకపోగా కేటాయించిన పూర్తి బడ్జెట్‌ను కూడా ఈ పథకానికి వినియోగించడంలో పూర్తిగా విఫలమైంది. చట్టం ప్రకారం రకరకాల కారణాలచేత కనీసం వంద పని దినాలు కల్పించడంలో విఫలమవుతుండగా బడ్జెట్ కేటాయింపులు ఈ పరిస్థితిని మరింత దిగజార్చుతున్నాయి. ఈ ఏడాది సగటున కల్పించిన పని దినాలు 50.23 కాగా గత ఆర్థిక సంవత్సరం ముందు అది 52.8 గా ఉంది. అంటే రానురానూ బిజెపి ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నదనడంలో సందేహం లేదు.రెండవది: నమోదైన కూలీల పేర్లు అర్థాంతరంగా తొలగించడం. గత సంవత్సరానికి ముందు ఉపాధి పథకానికి 25.2 కోట్ల మంది నమోదు కాగా ఆధార్ ఆధారిత ధ్రువీకరణ తర్వాత ఆ సంఖ్య 18.28 కోట్లకు తగ్గింది. అంతమందినే ప్రభుత్వం ఈ పథకానికి అర్హులుగా నిర్ధారించింది. బిజెపి ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఆధార్ ఆధారిత చెల్లింపు విధానం ప్రవేశపెట్టిన నాటి నుండి ఈ పరిస్థితి నెలకొన్నది. ఒకపక్క గ్రామీణ భారతంలో కొన్నేళ్లుగా నిరుద్యోగం, ఉపాధి లేమి పెరుగుతుండగా ఉపాధి కల్పించే జాబు కార్డుల తొలగింపు కూడా పని దినాల తగ్గింపుకు దారితీసింది. 2020 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పథకం 389.09 కోట్ల పనిదినాలు కల్పించగా గత ఆర్థిక సంవత్సరంలో కేవలం 286.26 కోట్ల పనిదినాలు మాత్రమే కల్పించింది.మూడవది: ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిన కొత్తలో దళిత ఆదివాసీల అసైన్డ్ భూములను అభివృద్ధిపరిచే పని బాగా ప్రోత్సహించడం జరిగింది. ఫలితంగా గ్రామీణ, వ్యవసాయ ఆర్థిక పరిస్థితుల్లో కొంతమేరకు వృద్ధి కనబడింది. కాగా తర్వాత వచ్చిన బిజెపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంత భూములపై కాక పట్టణ ప్రాంత భూముల అభివృద్ధిపై దృష్టి సారించింది. గతంలో 65 శాతం నిధులు వ్యవసాయ లేదా దాని అనుబంధ కార్యకలాపాలకు వినియోగించితే నేడు అది 46.74 శాతానికి పడిపోయింది. మరొక ముఖ్యమైన డిమాండ్ ఉపాధి వ్యవసాయ పనులను అనుసంధానించడం. ఉపాధి పనులను పెంచడానికి బదులుగా బిజెపి ప్రభుత్వం గ్రామీణ నిరుపేద రైతు కూలీలను భూస్వాముల ధనికుల భూముల్లో పని చేయమని బలవంతం చేస్తున్నది. తద్వారా గ్రామీణ ధనవంతులతో రైతు కూలీల బేరసారాల శక్తి తగ్గిపోయింది పనిదినాల సంఖ్య కూడా తగ్గిపోయింది. ఉపాధి చట్టానికి మరిన్ని తూట్లు పొడుస్తూ బిజెపి సర్కార్ రాష్ట్రాలకున్న నిర్ణయాత్మక శక్తి లేకుండా కేవలం కొద్ది సంఖ్యలో మాత్రమే పని దినాల కేటాయింపుకు తెగబడింది.నాలుగవది: ఉపాధి హామీ చట్టం అమలులో రైతు కూలీలకు పని దినాలు తగ్గే విధంగా యంత్ర సాంకేతికతను ప్రోత్సహించడం, సామాగ్రి విడి భాగాల కొనుగోలు ఖర్చును ఈ నిధుల నుండే ఖర్చు చేయడం జరిగింది. ఈ పథకం ప్రవేశపెట్టిన కొత్తలో కేవలం పది శాతం మాత్రమే వస్తువులు విడిభాగాలకు కేటాయించారు. మిగిలిన నిధులు రైతు కూలీల జీతాలు చెల్లింపులకు వినియోగించారు కానీ నేడు అది 36 శాతానికి పెరిగింది. యంత్రాల వాడకం కూడా పెరిగింది. పర్యవసానంగా రైతు కూలీల బదులు యంత్రాలు సాంకేతికత వినియోగం పెరిగి పని దినాలు పడిపోయాయి.ఐదవది: ఈమధ్య ఉపాధి రైతు కూలీలకు రెండు నుండి ఏడు శాతం వేతనం మాత్రమే పెంచడం కేవలం వారిని స్పష్టంగా ఈ పనులకు దూరంగా ఉంచడమే. వారి శ్రమ దోపిడీకి పాల్పడడమే. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 300 నుండి 307కు పెరగగా బీహార్‌లో 245 నుండి 255కు కేరళలో 346 నుండి 349కి వారి వేతనాలు పెరిగాయి. ఈ రకమైన పెంపు చేసినప్పుడు పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని జీవన వ్యయాన్ని గమనంలోనికి తీసుకోకపోవడం సిగ్గుచేటు. ఉపాధి చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన జీతాన్ని కేంద్రం కూడా అమలు పరచాలి. కేరళ ప్రభుత్వం 800 రూపాయలు నిర్ణయించగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది చాలా తక్కువగా ఉండటం శోచనీయం.

నిధులు ఇవ్వకుండా నీరుగార్చే కుట్ర

ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం త్రైమాసిక నిధులుగా రూ.29,803 కోట్లు గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖకు విడుదల చేసింది. ఇందులో రూ.19,226 కోట్లు మాత్రమే రాష్ట్రాలకు కేటాయించింది. పనిచేసిన రైతు కూలీలకు 14 రోజుల్లోగా చెల్లింపులు జరగాలి కానీ ఇప్పటికీ లక్షలాది మందికి సకాలంలో చెల్లింపులు జరగక అవస్తలు పడుతున్న పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం పూర్తిగా కేటాయించిన నిధులను రాష్ట్రాలకు విడుదల చేయకపోవడం దారుణం. బిజెపి ఈ విధంగా నిరుపేదలపై దాడికి పూనుకోగా కొన్ని రాష్ట్రాలు గ్రామాలను పట్టణీకరించే పనిలో అత్యుత్సాహం చూపుతున్నాయి. వాటిని మున్సిపాలిటీలలో కలుపుతున్నాయి. ఉపాధి చట్టం పట్టణాలకు వర్తించదు కాబట్టి ఆ చట్టం అమలు కొన్నిచోట్ల ప్రశ్నార్థకం అవుతున్నది. ఇది కేవలం పంచాయతీల్లోని గ్రామాలకు మాత్రమే వర్తిస్తుంది. అంటే ఇది చట్టాన్ని నీరుగార్చే కుట్రలో మరో భాగం. పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ నాయకత్వంలోని ప్రభుత్వంలో అవినీతి పేరుకుపోయిందనే సాకుతో గత మూడేళ్లుగా ఆ రాష్ట్రానికి కేంద్రం ఉపాధి నిధులు విడుదల చేయడం లేదు. నిధులు ఆపి గ్రామీణ కూలీలను ఇబ్బంది పెట్టిన కేంద్రం తీరును ఇటీవల కలకత్తా హైకోర్టు తప్పుపట్టింది. ఉపాధి గ్రామీణ ప్రజల హక్కు అని తేల్చిచెబుతూ 2025 ఆగష్టు ఒకటినుంచి ప్రారంభించాలని ఆదేశాలు జారీచేసింది.

## ప్రభుత్వ భూమిని రెగ్యులరైజ్ చేసిన అధికారుల పై హైడ్రా అధికారులకు పిర్యాదు ..




**శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

మండల పరిధిలోని నానక్ రామ్ గూడా సర్వే నెంబర్ 149 లోని ప్రభుత్వ భూమి ని కొందరు అధికారులు బినామీ గా ఉంది జీవో నెంబర్ 59 ద్వారా రెగ్యులరైజ్ చేశారని ఆరోపిస్తూ సిపిఎం మండల నాయకులు సోమవారం రోజు హైడ్రా అధికారులకు పిర్యాదు చేశారు. ఇక్కడ గజం 2 లక్షలకు పైగా విలువ చేస్తుందని, ఇంత విలువైన భూమి ని నామ మాత్రపు ధరతో రెగ్యులరైజ్ చేశారని, అడిగే వారు లేరు, ప్రశ్నించే వారు లేరని అధికారులు లక్షల రూపాయలు జీతం రూపం లో తీసుకుంటూ ప్రభుత్వ భూములను కాపాడాల్సింది పోయి, బ్రోకర్లు గా మారారని పిర్యాదులో పేర్కొన్నారు.అన్ని వ్యవస్థ లు కుళ్ళిపోయి, అడిగే నాథుడు లేడనే ధీమా లో ఉన్న అవినీతి అధికారులు పై విచారణ జరిపి చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు బుక్ చేయాలని కోరారు. పిర్యాదు చేసిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి చల్లా శోభన్, కార్యవర్గ సభ్యులు కొంగరి కృష్ణ, మాణిక్యం, వరుణ్ తదితరులున్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

సోమవారంకొమురవెల్లి మండల కేంద్రంలో మరియు మండలంలోని తపాస్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి సన్నాహక సమావేశం ఏర్పరచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ జడ్పిటిసి సిల్వేరు సిద్ధప్ప, మండల అధ్యక్షులు గీస బిక్షపతి, మండల నాయకులు తలారి కిషన్, సాలరీ కిష్టయ్య, సాములపల్లి కనకచారి, ముత్యం నర్సింలు, ఏర్పుల మహేష్, సిల్వేరి కనకమల్లేశం, మండల నాయకులు మొత్తం పాల్గొన్నారు. ఇన్చార్జీలు ముత్యాల బాల నరసయ్య, శ్రీధర్ రెడ్డి, మరియు టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



# ప్రైవేట్ వెంచర్ కోసం ప్రభుత్వ భూమిలో రోడ్డు. పనులు వేగం..

### బండ్ల బాటను కాస్త 40 ఫీట్ రోడ్డుగా మలుస్తుండడంతో విమర్శలు వెల్లువ...

### ప్రభుత్వ భూమిలో రోడ్డు వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కు ఆకుల సతీష్ ఫిర్యాదు..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**





దుండిగల్ పురపాలక పరిధి బౌరంపేట సర్వే నంబర్ 166/3 ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వెంచర్ కోసం పై అధికారుల అనుమతిలేకుండా అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ పేరుతొ బండ్ల బాటను కాస్త 40 ఫీట్ రోడ్డుగా మలుస్తుండడంతో విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.,ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వెంచర కోసం రెండు శాఖల అధికారులు సహకరిస్తుండడంతో అక్షిత జాతీయ దినపత్రిక పత్రికలో 12.వ తేదీన ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వెంచర్ రోడ్డు నిర్మాణం కోసం పచ్చని చెట్లు తొలగింపు అనే ప్రత్యేక కథనం వెలువడడంతో రెవెన్యూ,మున్సిపల్ అధికారుల భాగోతం బట్టబయలయ్యింది,ఉన్నతాధికారులు శాఖ పరమైన చర్యలకు ఉపక్రముస్తుం డడంతో సదరు అధికారులు తలలు పట్టుకుంటున్నారు.అని సమాచారం..

### ప్రైవేట్ వెంచర్ కోసం ప్రభుత్వ భూమికి ఎసరు..



బౌరంపేట సర్వే నంబర్ 166/,3 లోని ప్రభుత్వ భూమిలో ఓ ప్రైవేట్ వెంచర్ 40 ఫీట్ల రోడ్డు ఏర్పాటుకు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ప్రభుత్వ భూమిని తాకట్టుపెట్టారు, రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి బౌండిరీలు ఫిక్స్ చేయగా నివాస ప్రాంతం కాకపోయినా సులభ తర ప్రయాణం కోసం రోడ్డు విస్తరణ పనులంటూ మున్సిపల్ అధికారులు శరవేగంగా.కొనసాగిస్తున్నారు, అధికారుల నుండి అడ్మిస్ట్రేషన్ శాంక్షన్ లేకుండా నే రోడ్డు విస్తరణ పనులు చేపట్టడంతో విమర్శలు వినిపిస్తున్నాయి,వెంచర్ నిర్మాణదారునితో రెవెన్యూ,మున్సిపల్ అధికారులు చేతులు కలిపినట్లు పలు అనుమానాలకు తావిస్తుందని వినికిడి సుమారు కిలోమీటర్ మేర సిల్వర్ ఓక్ స్కూల్ నుండి ప్రభుత్వ భూమి మీదుగా ప్రైవేట్ వెంచర్ కోసం పై అధికారుల అనుమతిలేకుండా స్థానిక రెవెన్యూ,మున్సిపల్ అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రతిపాదనలు సిద్ధం చేయగా పనులు వేగంగా సాగుతున్నాయి.

### టీడీఆర్ ఇప్పిస్తామంటూ రైతులకు భరోసా..

ప్రైవేట్ వెంచర్ కోసం అధికారులు దగ్గరుండి రోడ్డు విస్తరణ పనులు సాగిస్తుండంతో అసైన్డ్ భూములు కొల్పోయినా రైతులు ఆందోళనకు దిగారు టీడీఆర్ ధ్రువపత్రాలు అందజేస్తామని వాటి ద్వారా మార్కెట్ రేటు లభిస్తుందని అధికారులు నమ్మబలకడంతో రైతులు శాంతించినట్లు సమాచారం..

### దుండిగల్ మున్సిపల్ రెవెన్యూ అధికారుల పై ప్రజావాణిలో ఫిర్యాదు..

ప్రైవేట్ వెంచర్ హెచ్ఎండీఏ అనుమతుల కోసం ప్రభుత్వ భూమిలో రెండు శాఖల అధికారులు 40 ఫీట్ రోడ్డు నిర్మాణం కోసం సహకరిస్తుండంతో రెవెన్యూ,మున్సిపల్ అధికారులపై సోమవారం మేడ్చల్ జిల్లా ప్రజావాణిలో బిజెపి నాయకుడు ఆకుల సతీష్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశాడు,దుండిగల్ మున్సిపాలిటీ లో మల్లంపేట నుండి బాచుపల్లి వరకు బౌరంపేట నుండి ప్రగతి నగర్ వరకు మాస్టర్ ప్లాన్ లో 100 ఫీట్స్ రోడ్డు విస్తరణకు సహకరించని మున్సిపల్ అధికారులు,ల్యాండ్ ఆక్వజేషన్ సహకరించని రెవెన్యూ అధికారులు బౌరంపేట ప్రభుత్వ భూమిలో జిల్లా కలెక్టర్,హెచ్ఎండీఏ అనుమతి లేకపోయినా రుద్రా కన్స్ట్రాక్షన్ హెచ్ఎండీఏ అనుమతుల కోసం బండ్ల బాటను 40 ఫీట్స్ రోడ్డు గా మార్చేందుకు ఎంఆర్ఓ సర్వే చేసి అప్పగించాగా,మున్సిపల్ కమీషనర్ ఆగమెగాలమీద రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నట్లు ఆయన విమర్శించాడు,దుండిగల్ తహసీల్దార్,మున్సిపల్ కమీసనర్ అధికారుల పై చర్యలు తీసుకోవాలన్నాడు..

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# బాల్ షేపవుట్ పై నేనేం వ్యాఖ్యానించలేను

## భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా

**అక్షిత ప్రతినిధి :**

తాజా ఇంగ్లాండ్ పర్యటనలో ఒక ఇష్యూ అటు ఇండియాను, ఇటు ఇంగ్లాండ్ ను ఇబ్బంది పెడుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆట మధ్యలోనే బాల్ పాడవడం, దాన్ని మార్చడం కోసం అంపైర్లతో చర్చించడం ఇరుజట్ల ఆటగాళు రెగ్యులర్ గా చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇలా పరిస్థితి రావడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.





ముఖ్యంగా కొత్త బంతి కూడా పది ఓవర్లు వేసిన తర్వాత కూడా షేప్ ఔట్ అయిపోవడం, అంపైర్ల తమ దగ్గరున్న పరికరాల ద్వారా దాన్ని పరీక్షించడం నిత్య కృత్యంగా అవుతోంది. తాజాగా దీనిపై భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా వ్యాఖ్యానించాడు. బంతి ఇలా తరచూ షేపవుట్ అవడంపై తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. అయితే తెలివిగా దీనిపై నేరుగా ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా, బంతి షేపౌట్ కావడంపై మాత్రం చురకలు అంటించాడు. బంతి ఇలా తరచూ ఇబ్బంది పెడుతుందని చెప్పి, ఐసీసీ ఆగ్రహానికి గురికానని బుమ్రా చెప్పుకొచ్చాడు. తాను చాలా కష్టపడి, బౌలింగ్ చేస్తున్నానని, ఇలా బంతి షేపౌట్ పై వ్యాఖ్యలు చేసి, మ్యాచ్ ఫీజులో కోత విధించుకోవడం తనకిష్టం లేదని వ్యాఖ్యానించాడు. అయితే బంతి రూపురేఖల వల్ల కొన్నిసార్లు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అయినా కూడా అలాగే బౌలింగ్ చేస్తున్నట్లు తెలిపాడు. ముఖ్యంగా కొన్ని సార్లు అంపైర్లను సంప్రదిస్తే వేరే బంతి ఇస్తున్నారని, మరికొన్నిసార్లు మాత్రం.. కొత్త బంతి లభించడం లేదని వ్యాఖ్యానించాడు. ఏదేమైనా బంతి మార్పు తన చేతిలో లేదని, తను మాత్రం మంచి బౌలింగ్ తో ఆడాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. ఇక మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్ లో తను రెండు వికెట్లు తీయడం వెనక బుమ్రా కృషి ఉందని తెలుగు కుర్రాడు నితీవ్ రెడ్డి వ్యాఖ్యనించగా, దాన్ని సున్నితంగా బుమ్రా తోసి పుచ్చాడు. తాను దీనిపై ఏం సలహాలు ఇవ్వలేదని, ఇప్పటి యువతరం కుర్రాళ్లు చాలా ఉత్సాహంగా అన్నీ నేర్చుకుంటున్నారని ప్రశంసించాడు. నిజానికి తనంతట తానుగా మధ్యలోకి వెళ్లి ఎవరికీ సలహాలు ఇవ్వబోనని, ఎందుకంటే తన బౌలింగ్ శైలి, లైన్ అండ్ లెంగ్త్ డిఫరెంట్ గా ఉంటాయని చెప్పుకొచ్చాడు. అయితే ఎవరైనా సాయం కోసం మాత్రమే కచ్చితంగా హెల్ప్ చేస్తానని, వాళ్లను గైడ్ చేసేందుకు సదా సిద్దంగా ఉంటానని చెప్పుకొచ్చాడు. ఇక రెండో రోజు కూడా రెండసార్లు ఇండియా కెప్టెన్ శుభమాన్ గిల్ అంపైర్లతో వాదనకు దిగాడు. మరోవైపు ఇంగ్లాండ్ కూడా బంతి షేపవుట్ కావడంపై అంపైర్లతో చర్చలు చేశారు. బంతి త్వరగా పాడవడంపై పలువురు మాజీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక మూడో టెస్టు రసవత్తరంగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ 387 పరుగులు చేయగా, ఇండియా కూడా సరిగ్గా అదే స్కోరుకు ఆలౌటైంది. అనంతరం రెండో ఇన్నింగ్స్ లో మూడో రోజు ఆట ముగిసేసరికి ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ లో 2/0 చేసింది.



## ద్రవిడ్ భారీ రికార్డ్ బద్దలు

### చరిత్ర సృష్టించిన శుభమన్ గిల్

**అక్షిత ప్రతినిధి :**

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డులు తిరగరాస్తున్నాడు. ఇదివరకే దాదాపు పది రికార్డులను తన ఖాతాలో వేసుకున్న గిల్ ఇంగ్లాండ్‌తో లార్డ్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న మూడో టెస్టులో రాహుల్ ద్రావిడ్ రికార్డును అధిగమించాడు. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 6 పరుగులు మాత్రమే చేయడం ఛేజింగ్ లో భారత జట్టుపై ఒత్తిడిని పెంచింది. అయితే, ఈ ఇన్నింగ్స్ ద్వారా రాహుల్ ద్రవిడ్ 23 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టాడు. ఇప్పుడు ఇంగ్లాండ్‌లో ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డ్ మిస్టర్ డిపెండబుల్ ద్రావిడ్ పేరట ఉండేది.మూడో టెస్టులో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేసర్ బ్రైడన్ కార్స్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. కీలకమైన ఈ ఇన్నింగ్స్ లో గిల్ కేవలం 6 పరుగులు చేశాడు. దీంతో ఈ టెస్ట్ సిరీస్‌లో గిల్ 607 పరుగులు చేశాడు. దాంతో ఇంగ్లాండ్‌లో ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇంతకు ముందు ఈ రికార్డు రాహుల్ ద్రావిడ్ పేరిట ఉంది. ద్రావిడ్ 2002లో ఇంగ్లాండ్‌లో జరిగిన 4 మ్యాచ్‌ల%ఖ్మ% 6 ఇన్నింగ్స్‌లలో మొత్తం 602 పరుగులు చేశాడు. ఇప్పుడు భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డుపై శుభ్‌మన్ గిల్ కన్నేశాడు. అతను టెస్ట్ సిరీస్ లో తరువాత మ్యాచ్ లలో ఇది సాధించవచ్చు. ఇంగ్లాండ్ పై టెస్ట్ సిరీస్ లో గ్రాహం గూచ్ పేరిట అత్యధిక పరుగుల రికార్డ్ ఉంది. గ్రాహం గూచ్ 1990లో 752 పరుగులు చేశాడు. గిల్ అతని రికార్డును బద్దలు కొట్టాలంటే తరువాత 4 ఇన్నింగ్స్‌లలో గిల్ 146 పరుగులు చేయాలి. గిల్ ఈ సిరీస్‌తో టెస్ట్‌లో టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. మొదటి ఇన్నింగ్స్‌లో అతను సెంచరీ చేశాడు. రెండో టెస్ట్‌లో అతను 430 పరుగులు (269o161) చేశాడు. ఓ టెస్టుల్లో ఒక భారత బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక స్కోరు ఇది. ఇంగ్లాండ్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసింది. జో రూట్ సెంచరీతో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 387 పరుగులు చేసింది. భారత్ నుంచి మొదటి ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ సెంచరీ చేయడంతో పాటు పంత్, జడేజాల హాఫ్ సెంచరీలతో ఇండియా కూడా 387 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ లో కేవలం 192 పరుగులకు ఆలౌట్ అయింది,

# యూరోపియన్ దేశాలకు ట్రంప్ షాక్


## 30 శాతం టారిఫ్‌ను విధించిన అమెరికా అధ్యక్షుడు

**ఫ్రాంక్‌ఫర్ట్(జర్మనీ) అక్షిత ప్రతినిధి :**

యూరోపియన్ దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ షాకిచ్చారు. ఆయా దేశాల నుంచి దిగుమతవుతున్న వస్తువులపై 30 శాతం టారిఫ్‌ను విధిస్తున్నట్టు శనివారం ప్రకటించారు. దీంతో ఫ్రెంచ్, ఇటలీ, జర్మనీ, స్పానిష్ దేశాల నుంచి దిగుమతవుత్ను చీజ్, లెదర్ గూడ్స్, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తుల ధరలు మరింత పెరగనున్నాయి.ఈయూ దేశాలకు చెందిన ఉత్పత్తులపై 20 శాతం ప్రతీకార సుంకాలను విధించనున్నట్టు ఏప్రిల్ నెలలో ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాతి క్రమంలో ఈ సుంకాన్ని 50 శాతానికి పెంచిన్న ట్రంప్..ఈసారి కాస్త కరుణించి 30 శాతానికి కుదించారు. ప్రతీకార సుంకాల విధింపుపై 27 మంది సభ్యులు కలిగిన ఈయూ ఎగ్జిక్యూటివ్ కమిషన్ అధ్యక్షుడు దీనిపై ఆశావాదంతో ఉన్నారు.

## యూరోపియన్ దేశాలు కూడా..

అమెరికా విధించిన ప్రతీకార సుంకాలకు బదులుగా యూరోపియన్ దేశాలు కూడా అంతే స్థాయిలో పన్ను విధించడానికి సిద్ధమవుతున్నాయి. అమెరికా నుంచి దిగుమతి అవుతున్న గొడ్డు మాంసం, వాహన విడిభాగాలు, బీర్లు, బోయింగ్ విమానాల తయారీలో వినియోగించే కీలక విడిభాగాలు సైతం అధికంకానున్నాయి.ప్రస్తుతం యూరోపియన్–అమెరికా దేశాల మధ్య 2024లో 1.7 ట్రిలియన్ యూరోలు(2 ట్రిలియన్ డాలర్లు) మేర వాణిజ్యం జరిగింది. సరాసరిగా రోజుకు 4.6 బిలియన్ యూరోల వాణిజ్యం జరిగినట్టు ఈయూ గణాంకాల శాఖ వెల్లడించింది. అమెరికా నుంచి యూరప్‌కు అత్యధికంగా క్రూడాయిల్, ఫార్మాస్యూటికల్స్, ఎయిర్‌క్రాఫ్ట్, ఆటోమొబైల్స్, మెడికల్, డయగ్నిస్టిక్ పరికరాలు ఎగుమతి అవుతున్నాయి. అలాగే యూరోపియన్ దేశాల నుంచి అమెరికాకు ఫార్మాస్యూటికల్స్, కార్లు, ఎయిర్‌క్రాఫ్ట్, కెమికల్స్, మెడికల్ పరికరాలు, వైన్, స్పిరిట్ అవుతున్నాయి.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# లక్షకు చేరువలో పుత్తడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బంగారం ధరలు మళ్లీ భగ్గుమంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ అధికంగా ఉండటంతో దేశీయంగా ధరలు పుంజుకుంటున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ పదిగ్రాముల ధర రూ.710 అధికమై రూ.99 వేల నుంచి రూ.99,710కి చేరుకున్నది. అలాగే 22 క్యారెట్ కలిగిన గోల్డ్ ధర రూ.650 అధికమై రూ.91,400 పలికింది. అంతకుముందు ఇది రూ.90,750గా ఉన్నది. బంగారంతోపాటు వెండి ధరలు భారీగా పుంజుకున్నాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ అధికంగా ఉండటంతో కిలో వెండి రూ.4 వేలు అధికమై రూ.1.25 లక్షలకు చేరుకున్నది.



# ఎంపీ వద్దిరాజు సన్నిహితుడు ముద్దు వినోద్ మృతి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రముఖ వాస్తుశిల్పి ముద్దు వినోద్ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంపీ రవిచంద్రకు వినోద్ 35 ఏండ్లుగా సన్నిహిత మిత్రుడు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వినోద్ సోమవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు.ఆయన మృతి చెందినట్లు సమాచారం తెలియగానే ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు తమ కూతురు డాక్టర్ గంగుల గంగాభవానితో కలిసి బంజారాహిల్స్ లోని నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.శోక తప్తులైన వినోద్ సతీమణి విమలశ్రీ, కూతురు ఛాయ సింధూజ,కుమారులు విశ్వనాథ్, విశ్వజిత్ లను ఓదార్చారు. తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు,ప్రగాఢ సానుభూతి తెలిపారు.స్వర్గీయ వినోద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసానిచ్చారు.మాజీ ఏమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, ఎంపీ రవిచంద్ర సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, శ్రీనివాస్ రెడ్డిలు వినోద్ భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

# వంగ జయ కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మూరి



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణ మహిళా అధ్యక్షురాలు వంగ జయ, మామ వంగ భూంరెడ్డి సోమవారం ఉదయం మరణించినందున, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కొమురవెల్లి మండల మర్రిముస్త్యాల గ్రామంలో వంగ భూమ్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించినారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం, చేర్యాల మండల, పట్టణ అధ్యక్షులు కొమ్ము రవి, దాసరి శ్రీకాంత్,కాంగ్రెస్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బంధిగ రాకేష్ కృష్ణ, ఏఎంసి డైరెక్టర్ వంగ కృష్ణా రెడ్డి, రాగుల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముత్యాల యాదగిరి, కాశెట్టి ఉపేందర్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ పిల్లి విజయ్, మండల యూత్ అధ్యక్షుడు భూమని బాలరాజు, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ తాటికొండ సదానందం, జంగని రవి,మండల మైనార్టీ సెల్ నాయకుడు ఎండీ ఖలీం పాషా తదితరులు పరామర్శించారు.

# రీల్స్ వ్యవహారం ఆత్మహత్య లకు దారి తీసింది

**భార్య, ఇద్దరు కూతుర్లు ఉండగానే యువ డాక్టర్ సృజన్ చెట్టా పట్టల్**

**కుటుంబంలో కలతలు రేపిన వ్యవహారం**

**దర్యాప్తు చేస్తున్న హసన్పర్తి పోలీసులు**

**వరంగల్, అక్షిత బ్యూరో:**







మృతుడు కేఏంసీలో అసిస్టెంట్ప్రొఫెసర్, మెడికవర్ హాస్పిటల్లో కూడా కన్సల్టెంట్ గా పని చేస్తున్న ఓ యువ డాక్టర్. భార్య, ఇద్దరు కూతుళ్లు ఉండగానే రీల్స్ చేస్తున్న మరో అమ్మాయితో ప్రేమాయణం కొనసాగించాడు. ఈ వ్యవహారం డాక్టర్ కుటుంబంలో కలతలు రేపింది.. ఫలితంగా ఆ డాక్టర్ భార్య ఆదివారం సాయంత్రం హసన్పర్తిలోని తన ఇంట్లో ఉరివేసుకుని మృతి చెందింది. ఆమె కూడా డాక్టర్ కావడం విశేషం.. ఉ న్నత కుటుంబంగా గుర్తింపు ఉన్న వారి ఇంట్లో రీల్స్ ప్రేమాయణం విషాదం నింపింది. హసన్పర్తి పోలీసులకు డాక్టర్ ప్రత్యూష కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ మట్టెవాడకు చెందిన డాక్టర్ ప్రత్యూష( ఎన్ఎస్సార్ ఆస్పత్రిలో డెంటిస్టు), కేఎంసీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అల్లాడి సృజనకు 2017లో వివాహం జరిగింది. వీరికి 2018లో మొదటి సంతానం కూతురు జన్మించింది. గత జనవరిలో రెండో సంతానంగా రెండో కూతురు జన్మించింది. అయితే.. ఎనిమిది నెలలుగా ఇన్స్టాగ్రామ్లో రీల్స్ చేస్తున్నఓ యువతితో డాక్టర్ సృజన్ కు పరిచయమై ప్రేమాయణం సాగించినట్లు సమాచారం. ఇదే విషయం కాస్తా.. ఇంట్లో తెలియడంతో డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ సృజన్ మధ్య తీవ్రస్థాయిలో గొడవలు జరిగాయని, తన కూతురును మానసికంగా, భౌతికంగా బాధపెట్టారని, సృజన్ తల్లిదం డ్రులు కూడా కొడుకు సృజన్ ను మందలించకుండా తమ కూతురునే ఇబ్బందులు పెట్టారని ప్రత్యూష కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ కూతురు మరణా నికి కారణమైన డాక్టర్ సృజన్ తోపాటు, కుటుంబ సభ్యులను, సదరు యువతిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఫిర్యాదు మేరకు హసన్ పర్తి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# కృష్ణ నదీ నీటిని సమృద్ధిగా వినియోగానికి చర్యలు

**-డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**

**-పాలేరు రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ లెఫ్ట్ లాల్ బహదూర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

కృష్ణా నది నీటిని తెలంగాణ రాష్ట్రం సమృద్ధిగా వినియోగించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సి.%శ్రీ%ఎం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి కూసుమంచి మండలంలో సోమవారం పర్యటించి పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ లెఫ్ట్ లాల్ బహదూర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు ఖరీఫ్ సాగుకు సాగు నీటిని విడుదల చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ నాగార్జున సాగర్ జోన్ 2, పాలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు సాగునీరు నేడు విడుదల చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ రంగం విద్యుత్ బహుళ సార్థక ప్రాజెక్టులకు మన ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ హయంలో చేసిన అసంబద్ద చర్యల కారణంగా మనకు నష్టం వాటిల్లిందని కృష్ణ గోదావరి నదులలో మన వాటా సాధన పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు.శ్రీశైలం ప్రాజెక్టు వద్ద రాయలసీమ నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ ప్రాజెక్టు జోన్ 1, 2 ప్రాంతాలు ఇబ్బందులకు గురి అవుతాయని పదే పదే అప్పటిలో చెప్పినప్పటికి గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఏపి ప్రభుత్వం శ్రీశైలం నుంచి రోజుకు 11 టిఎంసీల నీరు తరలించేందుకు నిలువ ప్రాజెక్టుల నిర్మాణానికి గత ప్రభుత్వం సహకరించిందని డిప్యూటీ సీఎం ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తూ ముందుకు పోతున్నామని అన్నారు. కృష్ణ నది పై పెండింగ్ ఉన్న కల్వకుర్తి నెట్టెంపాడు భీమా కోయిల్ సాగర్ పాలమూరు రంగారెడ్డి ఎస్.ఎల్.బీ.సీ. వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు నూతనంగా నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు ప్రభుత్వం నిర్మిస్తుందని కృష్ణా నదిలో వీలైనంత మేరకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.గత ఏడాది వచ్చిన భారీ వరదల కారణంగా పాలేరు లోని నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ (యూటి) ప్రమాదానికి గురైందని, దీనిని 14 కోట్ల 20 లక్షల రూపాయలతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి పునరుద్దరణ చేశామని అన్నారు.రైతులకు సాగునీరు అందించడంతో పాటు రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి అందించామని 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీ 29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 18 నెలల కాలంలో 17 వేల 500 కోట్ల విద్యుత్ సబ్సిడీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.రైతు సంక్షేమ కార్యక్రమాల అమలు ద్వారా రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని మన రాష్ట్రం అన్నపూర్ణగా విత్తన భా%శీ%డాగారంగా తయారు చేయడం జరిగిందని 65 శాతం ఆధారపడిన వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ కింద ఉన్న 2 లక్షల 53 వేల ఎకరాల నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేశామని అన్నారు. గత ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాలో అనేక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని నాగార్జునసాగర్ ప్రధాన కాలువ అనేక యూటి లు కొట్టుకు పోయాయని వాటిని యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరణ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఇరిగేషన్ ఎస్ఇ ఎం వెంకటేశ్వర్లు ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్ ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్ వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడమ కాల్వకు నీరివ్వరా?

**ఆయకట్టుకు సాగు నీటి విడుదలకు మంత్రి ఉత్తమ్ మొండిచేయి**

**నల్లమోతు భాస్కర్ రావు**





**మిర్యాలగూడ, జూలై 14 అక్షిత ప్రతినిధి :**

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ సాగు నీటిని ఖమ్మం జిల్లా మంత్రులు విడుదల చేయగా నల్లగొండ జిల్లాలో సాగుకు నీరు ఇవ్వడంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి నల్లమోతు భాస్కర్ రావు ఆరోపించారు. సోమవారం స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా, కృష్ణా జిల్లా నూజివీడు వరకు సాగు కోసం నీటివిడుదల చేయగా, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా పాలేరు రిజర్వాయర్ నుండి సాగుకు నీరు విడుదల చేశారనీ, నల్లగొండ జిల్లా మంత్రులు మాత్రం ప్రేక్షకులుగా మారారని, చలనం లేదని ఆయన ఆరోపించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం 555 అడుగులుండగా జిల్లాలో కూడ సాగుకు నీరు విడుదల చేయాలని, ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ సాగు ప్రారంభం కాగా నల్లగొండ జిల్లాలో ప్రారంభం కాకపోవడం విడ్డూరమన్నారు. వేసిన నారు మడులు ఎండిపోతున్న ఇప్పటివరకు జిల్లాలో నీరు విడుదల చేయలేదని ఆరోపించారు. వెంటనే జిల్లా ఆయకట్టుకు నీరు విడుదల చేయాలని కోరారు. బిసి రిజర్వేషన్ కు బిఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని, అయితే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే పనికి రాదంటున్న సమయంలో కేంద్రాన్ని ఒప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. వైటిపిఎస్ లో భూములు కోల్పోయిన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని కోరేందుకు రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసేందుకు టైం అడిగిన ఇవ్వలేదన్నారు. 19 నెలలు గడిచిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు.రెండు లక్షల కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చి ఏం చేయ లేదని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్ ఆరోపించారు. ఇప్పటికే రేషన్ కార్డులు సరిపోను ఉన్నాయని, గతంలో ఉన్నవారందరికీ ఇస్తు వచ్చామని ఆయన తెలిపారు. ఇప్పుడు రేషన్ కార్డులు అవసరం లేకున్న పంపిణీ అంటూ హంగామా చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్రంలో విషయ పరిజ్ఞానం లేని సిఎం, మంత్రులున్నారని ఎమ్మెల్సి ఎంసి కోటిరెడ్డి విమర్శించారు. నది జలాలు దోపిడీకి గురవుతున్న కెఆర్ఎంబినీ నిలదీయడంలో పాలకులు విఫలమైనారని ఆరోపించారు. యూరియా కొరత ఉన్నదని సక్రమ సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎ.నాగార్జునాచారీ, డి.నారాయణరెడ్డి, డి.చిట్టిబాబు, ఎండి. యూసుఫ్, మొహసిన్ అలీ, ఎం. కరుణాకర్ రెడ్డి, బాలాజీనాయక్, పెండ్యాల పద్మ, కె.రమాదేవి, మహేశ్ గౌడ్, ఎండి.ఇలియాస్, ఫయాజ్, తిరందాసు విష్ణు, మలోతు రవీందర్ నాయక్, హాతిరామ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి

**బీసీ కమిషన్ కు ఫిర్యాదు**

**బీసీ ఉద్యగ సంఘాల నేత శ్రీనివాస్**


**మిర్యాలగూడ, జూలై 14 అక్షిత ప్రతినిధి :**

బీసీలను ఏకం చేసి వారికి రాజ్యాంగ పర పదవులు దక్కాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లిస్తున్న పన్నుల నుంచి సంక్షేమం రిజర్వేషన్ల పేరిట బీసీలు వాటాలను పొందే విధంగా చైతన్య పరుస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై జాగృతి సంస్థ వ్యవస్థాపకులు కల్వకుంట్ల కవిత అనుచరులు దాడి చేయటాన్ని బీసీ సమాజం సహించబోధని బీసీ ఉద్యోగ సంఘాల నేత, ఎమ్మెల్సీ మల్లన్న వ్యక్తిసహాయకులు బొమ్మనబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం జాగృతి నేతలు క్యూ న్యూస్ ఆఫీస్ కు చేరుకొని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సిబ్బందిపై దాడి చేసి గాయపరిచి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు తిరుమలగిరి సురేందర్, రాపోలు జయప్రకాష్ లకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబాటుకు నెట్టి వేయబడిన బీసీ ఇతర సామాజిక వర్గాలకు రాజకీయాల్లో ప్రాధాన్యత దక్కాలని మల్లన్న చేస్తున్న పోరాటం ప్రజలు గుర్తించి ఎక్కడికి వెళ్లిన అతనికి ఘన స్వాగతం పలుకుతూ తమ నాయకుడు వచ్చాడని భరోసాగా ఉంటున్న వేళ జాగృతి నేతలు బీసీ సమాజాన్ని భయపెట్టించేమీ విధంగా కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు క్యూ న్యూస్ ఆఫీసులో విధ్వంసం చేశారని మండిపడ్డారు. బీసీ సమాజంపై అటాక్ చేస్తే ఉద్యమం ఆగక పోగ మరింత ఉధృతంగా మారుతుందన్నారు. రానున్న రోజుల్లో బీసీలు తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారం చేపట్టడం ఖాయమని ఇలాంటి దాడలకు ప్రయత్నిస్తే పరిణామాల తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట కడారి వెంకట్ యాదవ్ ఉన్నారు.



# తాడి కార్పొరేషన్ చెక్కులు తక్షణమే విడుదల చేయాలి

**ములుగు అక్షిత బ్యూరో,**




కల్లు త కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషి యాలు, తాడి కార్పొరేషన్ చెక్కులు తక్షణమే మంజూరు చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి తక్షణమే వృత్తి పించన్ మంజూరు చేయాలని ఏజెన్సీలో రద్దు చేసిన సొసైటీలపై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేయడం జరిగింది . ఈ సందర్భంగా గీత సంఘం జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండె రవి గౌడ్ లు మాట్లాడుతూ, గత సంవత్సరం జూలై నెల 14న లస్కర్ గూడ లో ముఖ్యమంత్రి సేఫ్టీ మొకులు పంపిణీ సందర్భంగా పెండింగ్ ఎక్స్గ్రేషియాలు 13 కోట్ల రూపాయలుఇవ్వాలని ముఖ్యమంత్రి కి కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వగా ఆ రోజే పెండింగ్లో ఉన్న 13 కోట్లు విడుదల చేస్తామని చెప్పడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు సంవత్సరం గడిచిన ఒక రూపాయి కూడా బాధిత కుటుంబాలకు ఇవ్వ లేదు గీత కార్మికులకు ఇవ్వాల్సిన జాప్యాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేయడం జరిగింది. అందులో భాగంగానే ములుగులోబుర్ర జనార్దన్ గౌడ్ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా సంఘం నాయకులు నరసయ్య గౌడ్, రవి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ 50 సంవత్సరాల నుండి ప్రతి గీత కార్మికు గుర్తించిన ఐదువేల ప్రభుత్వం ఇప్పటికైనా కల్లు గీత కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి గౌడ సంఘాల నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే పోరాటాలు తప్పవని అన్నారు. నిరాహార దీక్ష అనంతరం కలెక్టర్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలోకల్లు గీత కార్మిక సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చెవుగాని స్వప్న గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ గౌడ్, చిక్క అశోక్ గౌడ్, తాళ్లపల్లి నరేందర్, గడ్డం మొగిలి గౌడ్,నవీన్ గౌడ్ చిక్క అశోక పాటు 50 మంది కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
www.aakshitha.com




# అనసూయని కూడా భలే బురిడి కొట్టించారుగా.. వారిపై ఫుల్ ఫైర్

ఈ మధ్య ఆన్‌లైన్ మోసాలు చాలా ఎక్కువగా జరుగుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. సామాన్యులతో పాటు సెలబ్రిటీలు కూడా మోసాల బారిన పడతున్నారు. తాజాగా అందాల నటి అనసూయ తాను మోసపోయినట్టు చెప్పి షాకిచ్చింది. బుల్లితెరపై యాంకర్‌గా కెరీర్‌ను ప్రారంభించిన అనసూయ భరద్వాజ్, ఇప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీలో నటిగా సత్తా చాటుతుంది. తన యాక్టింగ్‌తో ప్రేక్షకుల మన్ననలు పొందుతూ, గ్లామర్‌తో అభిమానులను ఆకట్టుకుంటోంది.రామ్ చరణ్–సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన 'రంగస్థలం' చిత్రంలో ఆమె పోషించిన 'రంగమ్మత్త ' పాత్ర అనసూయ కెరీర్‌కు మైలురాయిగా నిలిచింది. ఆ సినిమాతోనే విమర్శకుల ప్రశంసలు సొంతం చేసుకుంది.



# సున్నితమైన భావాలతో ఆలోచింపజేసేలా.

మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెల ప్రధాన పాత్రలు పోషిస్తున్న రూరల్ కామెడీ ఎంటైర్టైనర్ 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. ప్రవీణ పరుచూరి స్వీయ దర్శకత్వంలో గోపాలకృష్ణ పరుచూరితో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రానా దగ్గుబాటి సమర్పకుడు. ఈ నెల 18న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఇది ఓ గమ్మత్తైన సినిమా. రెండున్నర గంటలపాటు హాయిగా నవ్వుకునేలా సినిమా ఉంటుంది. ద్వితీయార్ధంలో నా శైలి సున్నితమైన భావాలు తెరపై కనిపిస్తాయి. ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసే సినిమా ఇది.' అని తెలిపారు. ఈ చిత్రంలో నటించే అవకాశమిచ్చిన యూనిట్ సభ్యులందరికీ హీరో మనోజ్‌చంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా నటులు రవీంద్ర విజయ్, బెనర్జీ, ఫణి కూడా మాట్లాడారు. ప్రవీణ పరుచూరి, బొంగు సత్తి, ప్రేంసాగర్ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కథ, మాటలు: గురుకిరణ్ బత్తుల, కెమెరా: పెట్రోస్ ఆంటోనియాడిస్, సంగీతం: మణిశర్మ, నేపథ్య సంగీతం: వరుణ్ ఉన్ని, నిర్మాణం: పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్.





# ఓ మధురమైన ప్రయాణం

అగ్ర నిర్మాణ సంస్థ సితార ఎంటైర్టైన్మెంట్స్ యువతారలతో రూపొందిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ' వింటారా సరదాగా'. అశోక్ గల్లా, శ్రీగౌరీ ప్రియ జంటగా నటిస్తున్న ఈ సినిమా ద్వారా ఉద్భవ్ రఘు దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నిర్మాణంలో ఉన్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా టీజర్‌ని శనివారం హైదరాబాద్‌లో ఘనంగా విడుదల చేశారు. అమెరికా నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని టీజర్ చెబుతున్నది.ఎన్నో కలలతో కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టిన తెలుగు విద్యార్థుల ప్రయాణాన్ని చూపిస్తూ టీజర్ సాగింది. స్నేహం, ప్రేమ, గందరగోళం, ఊహించని సవాళ్లు.. ఈ ఎమోషన్సన్నీ టీజర్‌లో కనిపించాయి. ఇది భావోద్వేగాలతో కూడిన మధురమైన ప్రయాణం అని, టీజర్‌లో మాదిరిగానే సినిమాలో కూడా అశోక్ గల్లా, శ్రీగౌరీప్రియ కెమిస్ట్రీ అద్భుతంగా ఉంటుందని, యువతరంతోపాటు కుటుంబ ప్రేక్షకులు కూడా మెచ్చేలా ఉండే వినోదాత్మక చిత్ర ఇదని మేకర్స్ చెబుతున్నారు.రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్, హర్ష చెముడు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విజయ్ బుల్గానిన్, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య.



# పెద్దిలో గౌర్నాయుడు

కన్నడనాట శివన్నగా ప్రసిద్ధుడు సూపర్‌స్టార్ శివరాజ్ కుమార్. హీరోగా తిరుగులేని స్టార్‌డమ్‌ను ఆస్వాదిస్తూనే..మరోవైపు అతిథి పాత్రల్లో కూడా అలరిస్తుంటారాయన. తాజాగా ఆయన రామ్‌చరణ్ 'పెద్ది' చిత్రంలో ఓ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ పాన్‌ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామాకు బుచ్చిబాబు సానా దర్శకుడు. శనివారం శివరాజ్‌కుమార్ పుట్టిన రోజుని పురస్కరించుకొని 'గౌర్నాయుడు'గా ఆయన ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. ఇందులో ఆయన రగ్గ్‌డ్ లుక్‌తో రఫ్ అండ్ టఫ్‌గా కనిపిస్తున్నారు. కథాగమనంలో ఆయన పాత్ర కీలకంగా ఉంటుందని చిత్రబృందం పేర్కొంది. వచ్చే ఏడాది మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి సంగీతం: ఏ.ఆర్.రెహమాన్, నిర్మాణ సంస్థ: వృద్ధి సినిమాస్, సమర్పణ: మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, రచన–దర్శకత్వం: బుచ్చిబాబు సానా.

# బ్యాంక్ దోపిడీ నేపథ్యంలో..

దీక్షిత్‌శెట్టి హీరోగా నటిస్తున్న తెలుగు, కన్నడ ద్విభాషా చిత్రం 'బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి'. అభిషేక్ ఎమ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీదేవి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై హెచ్.కె.ప్రకాష్ నిర్మిస్తున్నారు. క్రైమ్ కామెడీగా తెరకెక్కిస్తున్న ఈ సినిమా టీజర్‌ను శనివారం విడుదల చేశారు. బ్యాంక్ దోపిడికి వెళ్లిని హీరో గ్యాంగ్‌కి అక్కడ కేవలం 67వేల రూపాయలు మాత్రమే దొరుకుతాయి. ఆ తర్వాత వారికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయనే అంశాలతో టీజర్ వినోదప్రధానంగా సాగింది. క్రైమ్ కామెడీ థ్రిల్లర్ ఇదని, చక్కటి వినోదంతో సాగుతూ థ్రిల్‌ని పంచుతుందని మేకర్స్ తెలిపారు. బృందా ఆచార్య గోపాల్‌కృష్ణ దేశ్‌పాండే, సాధు కోకిల, శృతి హరిహరన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జుధాన్ శ్యాండీ, రచన–దర్శకత్వం: అభిషేక్ ఎమ్.






# అతను నన్ను తిరిగి కొట్టాడు!

జీవితంలో తనకు ఎదురైన చేదు అనుభవాలను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు దంగల్ భామ ఫాతిమా సనాషేక్. ఆమె మాట్లాడుతూ 'గతంలో ఓ వ్యక్తి నన్ను ఇబ్బందికరంగా తాకాడు. అతను అసభ్యకరంగా ప్రవర్తించడంతో నాకు సహనం నశించి అతని చెంప ఛెళుమనిపించాను. అతను వెంటనే నన్ను తిరిగి కొట్టాడు. నిజంగా నేను షాక్ అయ్యాను. తప్పు చేసింది అతను. నేను బాధితురాలిని. నన్నెలా కొడుతాడు? నిజంగా ఆ సంఘటన నన్నెంతో బాధించింది. ఇప్పటికీ ఆ క్షణం గుర్తొస్తే చెప్పలేనంత కోపం వస్తుంది నాకు. ఇలాగే లాక్‌డౌన్ టైమ్‌లో ఓసారి సైకిల్ రైడ్‌కి వెళ్లాలనిపించి, మాస్క్ ధరించి ముంబయ్ రోడ్లమీదకు వెళ్లాను. నేను వెళ్తూ ఉంటే ఓ టెంపో డ్రైవర్ నన్ను ఫాలో అయ్యాడు. హారన్ మోగిస్తూ, ఇష్టం వచ్చినట్టు పిలుస్తూ వెంటాడు. అతడి మాటలు నన్నెంతో బాధించాయి. ఈ సందర్భంగా సాటి స్త్రీలకు నేను చెప్పేదొక్కటే. మనకేదైనా సమస్య ఎదురైతే.. దాన్ని మనమే ఎదుర్కోవాలి. సాధ్యమవుతుంది.'

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు ఆర్థిక సహాయం అందజేత



**అక్షిత ప్రతినిధి,చౌటుప్పల్**

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఐతరాజు వెంకటేష్ కి గత వారం రోజుల క్రిందట ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది ఇట్టి విషయాన్నీ మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి తెలియజేయగా ఆర్థిక సహాయం చిన్నకొండూర్ గ్రామ శాఖ తరుపున అందించి కార్యకర్త తో ఫోన్ లో మాట్లాడి ఆ కుటుంబాన్ని ఓదార్చిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మరియు చిన్న కొండూరు బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చీమ కండ్ల కృష్ణయ్య,ప్రధాన కార్యదర్శి తిగుళ్ల బాలకృష్ణ తోటి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు కూడా అండగా నిలిచిన చిన్న కొండూరు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ తోటి కార్యకర్తను పరామర్శించి 32 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు దోర్నాల సత్తిబాబు,బండ్ల భాగ్యమ్మ నరసింహ, బోయిని నరసింహ,బండ్ల శ్రీకాంత్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెక్క రాములు,గరిశే జంగయ్య,సమరసింహారెడ్డి,తీగుళ్ల రామచంద్రం,చెక్క కిష్టయ్య చంద్రయ్య,గరిశే వెంకటేష్,దోర్నాల నరేష్,బక్క స్వామి, నానంచర్ల శీను,మహంకాళి,చెక్క శివ,చింతల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ గూటికి" పెద్ది"

### భాస్కర్ రావు సమక్షంలో స్వంత గూటికి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు పెద్ది శ్రీనివాస్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన ఇమడలేక పెద్ది శ్రీనివాస్ గౌడ్ స్వగృహం బిఆర్ఎస్ లొ ప్రవేశించారు. మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు, బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీందర్ కుమార్ నాయక్, ఎమ్మెల్సీ కోటిరెడ్డిలు పెద్ది శ్రీనివాస్ గౌడ్ కు గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయాసింహారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఏ.నాగార్జునచారి, బిఆర్ఎస్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్దూం, మాజీ కౌన్సిలర్ మజీద్, పూనాటి లక్ష్మీనారాయణ, హాథీరాం నాయక్, వినోద్ నాయక్, డి.రవినాయక్ పాల్గొన్నారు.

## గురుకులంలో ఉన్న గట్టును తొలగించాలి

### జిల్లా కలెక్టర్ త్రిపాఠికి ఎస్ఎఫ్ఐ వినతి

**మిర్యాలగూడ, జూలై 14 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల పరిధిలో ఉన్న గట్టును తొలగించాలని సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ గురుకులం ఆవరణలో గట్టు ఉండడం వల్ల విషపూరితమైన పాములు తేళ్లు సంచరిస్తున్నాయని, విద్యార్థినిలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. రెండు రోజుల క్రితం విషపూరితమైన పాము పాఠశాలలో చొరబడి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిందన్నారు గట్టు ఉండటం వల్ల గిరిజన విద్యార్థులు ఆడుకోవడానికి ఆట స్థలం లేక మానసిక శారీరిక దృఢత్వాన్ని కోల్పోగలుగుతున్నారన్నారు. బాలికల పాఠశాలలో పురుష ఉపాధ్యాయుడు ఉండడం వల్లవిద్యార్థినిలు ఇబ్బందికి గురవుతున్నారన్నా రు. జిల్లా కలెక్టర్ గిరిజన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో ఆశ్రమ పాఠశాల పరిధిలో ఉన్న గట్టును తొలగించాలన్నారు. మహిళా విద్యాసంస్థలో పురుష ఉపాధ్యాయుడిని కాకుండా మహిళా ఉపాధ్యాయురాలు ను నియమించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదానాయక్, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్ పాల్గొన్నారు.



# షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

### సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్యం

### అంగన్వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తాం

### మహిళా శిశు సంక్షేమ శాఖ సమావేశంలో మంత్రి సీతక్క

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మిషన్ మోడ్‌లో పనిచేస్తుందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. శక్తివంతమైన, ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అందరూ పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్య పడుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు దేశానికే ఆదర్శంగా తెలంగాణ అంగన్వాడీ కేంద్రాలను తీర్చి దిద్దుతామని వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ -2047 డాక్యుమెంట్ కు అనుగుణంగా అంగన్వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సేవల బలోపేతం, చిన్నారుల్లో పోషకాహార మెరుగుదల, మహిళా స్వయం సహాయక బృందాల భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్రస్థాయి సమావేశం బేగంపేటలోని టూరిజం ప్లాజా వేదికగా సోమవారం నాడు ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మంత్రి సీతక్క అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పోషకారంపై పనిచేస్తున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్, సీఎఫ్‌టిఆర్ఐ (మైసూర్), ఎయిమ్స్, ఇక్రిసాట్, యూనిసెఫ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రథం, ఆంధ్ర మహిళా సభ, హర్మన్, బాల రక్షభారతి వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోషకాహారం అందించడం లో లైన్ డిపార్ట్ మెంట్లు-గా వ్యవహరిస్తున్న పలు సంక్షేమ శాఖలు, సివిల్ స్లప్పైస్, విద్యా శాఖ, టీజీ ఫుడ్స్, సెర్ప్, ఐ అండ్ పీఆర్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని తమ విలువైన అభిప్రాయలు తెలియ చేశారు. వారి అభిప్రాయలను, అనుభవాలను, ఆలోచనలను ఆసక్తిగా విన్న మంత్రి సీతక్క వారి సూచనలతో తెలంగాణ పోషకాహార ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించారు. అంగన్వాడీ లబ్ధిదారులకు రోజుకు 200 మిల్లీ లీటర్ల విజయ పాలు, కిశోర బాలికలకు పోషకాలతో కూడిన పల్లీ, తృణ ధాన్య పట్టీలు, వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..పోషకాహార తెలంగాణ నిర్మాణం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో భాగస్వామ్య




పక్షాలతో సమావేశం నిర్వహించినట్లు- వెల్లడించారు. నిపుణుల అభిప్రాయాలను, అనుభవాల ఆదారంగా పోషణ తెలంగాణ కోసం కార్యాచరణను రూపొందించి, అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణ లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు. ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడీ కేంద్రాల సేవల్లో తీసుకొచ్చిన మార్పులను వివరించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అంగన్వాడీల్లో ఎన్నో పోషకాలున్న కోడిగుడ్డు సరఫరాను నిలపి వేయగా..తెలంగాణలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కౌమార బాలికలకు పోషకాహారం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు- చెప్పారు. నిపుణుల సలహ మేరకు అన్ని వయసుల వారికి పౌష్టికాహారం అందించే అంశం పరిశీలనలో ఉందన్నారు. అన్ని రంగాల్లో ముందజలో ఉన్న తెలంగాణలో పోషకార లోపంతో పిల్లలు భాదపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు- వెల్లడించారు.పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు- తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, మహిళా స్వయం సహయక బృందాల సహకారాన్ని తీసుకుంటామన్నారు. అంగన్వాడీలపై తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని పెంచేలా సేవల నాణ్యత పెంచుతున్నామని చెప్పారు. అమ్మ ఒడి నుంచి చిన్నారులు అంగన్వాడి బడి లో చేరేలా ప్రోత్సహించాలని కోరారు. అంగన్వాడీల్లో ఆహారంతో పాటు- అక్షరం, ఆరోగ్యం లభిస్తుందని పేరెంట్స్ కు తెలియ జెప్పాలని సూచించారు. ఇక నిర్మాణ సౌకర్యం లేని ప్రాంతాల్లో మొబైల్ అంగన్వాడీలను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. నాక్, జె ఎన్‌టీయూ వంటి సంస్థలు మోడల్స్ సిద్ధం చేస్తున్నట్లు- తెలిపారు. హైదరాబాద్ లో వలస కూలీల పిల్లలకు పౌష్టికాహరం అందించేలా మొబైల్ అంగన్వాడీలు నిర్వహిస్తామన్నారు. వారానికి కనీసం రెండు సార్లు అయా ప్రాంతాల్లో పోషకాహారన్ని అందిస్తామని తెలిపారు. ఇక అంగన్వాడీ కేంద్రాలను దత్తత తీసుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ఆసక్తిని తెలిపిన నేపథ్యంలో అవసరమైన ప్రోత్సాహక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణానికి ఆరోగ్యవంతమైన చిన్నారులే కీలకమన్నారు. అందుకే అంగన్వాడి కేంద్రాల సేవలపై పూర్తి దృష్టి సారించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. అంగన్వాడి సిబ్బంది స్పష్టమైన లక్ష్యంతో పనిచేస్తే ఫలితాలు మెరుగ్గా వస్తాయని పేర్కొన్నారు. మంత్రి సీతక్క ప్రత్యేకంగా పోషన్ వాటిక కార్యక్రమం కింద నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా ఆరు రకాల కూరగాయల విత్తనాలతో కూడిన సీడ్స్ కిట్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. మొదటి విడతలో 4,500 అంగన్వాడి కేంద్రాలకు ఈ విత్తనాల కిట్లు పంపిణీ చేయనున్నట్లు- పేర్కొన్నారు. వీటిలో పాలకూర, తోటకూర, మెంతికూర, టమాట, వంకాయ, బెండకాయ విత్తనాలు ఉన్నాయి. అంగన్వాడీ కేంద్రాల్లో వీటిని పెంచి లబ్దిదారులకు వండి పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్ వాడీ సేవల బలోపేతం కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సమావేశంలో మంత్రి సీతక్క తో పాటు- మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ జీ. సృజన, తెలంగాణ ఫుడ్ ఎంపీ చంద్రశేఖర్ రెడ్డి, ఐ అండ్ పీఆర్ అడిషనల్ డైరెక్టర్ డీ ఎస్ జగన్, ఇతర శాఖల ఉన్నతాధికారులు, పాల్గొన్నారు.

## ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఏడాదికి ఉచితంగా నాలుగు గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావుకు వినతి పత్రం అందించిన (టీఎస్ జెఏ) నాయకులు



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

అహర్నిశలు ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా కొనసాగుతూ ఉచితంగా వార్తా సేవ సమాచార సేవ అందిస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి వర్కింగ్ జర్నలిస్టు కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఏడాదికి ఉచితంగా నాలుగు గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు వినతి పత్రం అందించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రానికి వచ్చిన రామచంద్రరావుకు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని అందించి అనంతరం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడారు. అహర్నిశలు ఉచితంగా ప్రజాక్షేత్రంలో కొనసాగుతున్నటువంటి జర్నలిస్టుల గురించి కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు భారమవుతున్న నేపథ్యంలో ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు రోజుకు ఉచితంగా లీటర్ పెట్రోల్ ఇవ్వాలన్నారు. అదేవిధంగా మండల స్థాయి జర్నలిస్టుకు సైతం దేశంలో ఎక్కడికైనా వెళ్లి రావడానికి ఉచితంగా రైల్వే పాసులు ఇవ్వాలని ఇంతే కాకుండా జర్నలిస్టులకు ఆర్థికపరమైన ఇబ్బందులు లేకుండా నెలసరిగా కొంత ఆర్థిక సహకారం ప్రభుత్వం ద్వారా అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు దుస్స చంద్రశేఖర్, నియోజకవర్గ అధ్యక్షుడు యాతాకుల మధుసూదన్, సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు కొమ్మగాని సైదులు గౌడ్, ఉపాధ్యక్షుడు బచ్చలకూరి వెంకన్న, ఆత్మకూర్ (ఎస్) అధ్యక్షుడు కొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పాలిటి శాపంగా మారిన కాంట్రిబ్యూషన్ పెన్షన్

- కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం( సి.పి.ఎస్) ను రద్దు చేయాలి
- టి.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నర్ర శేఖర్ రెడ్డి
- జిల్లా కార్యదర్శి గేర నర్సింహ




**నాంపల్లి, అక్షిత న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి జిల్లా కుటుంబ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ సారథ్యంలో టి ఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల సభ్యత్వ జనరల్ ఫండ్ క్యాంపెనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలతో హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా టీఎస్ యుటిఎఫ్ పనిచేస్తుందని ఉపాధ్యాయుల యొక్క సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అక్రమ డిప్టేషన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని, ఉపాధ్యాయుల పాలిటి శాపంగా మారిన కాంట్రిబ్యూషన్ పెన్షన్ (సి.పి.ఎస్ స్కీమ్) రద్దుచేసి పాత పెన్షన్ వర్తింపజేయాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ను పెంచడం కోసం ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేయాలని వారన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మెకాలానికి సంబంధించిన జీతం వెంటనే చెల్లించాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద జీతాలు చెల్లించాలని కారుణ్య నియామకాలు ఇవ్వాలని హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆగిపోయిన ప్రమోషన్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ప్రమోషన్లలో పారదర్శకత పాటించాలని ఉపాధ్యాయులకు రావలసి పెండింగ్ డి ఎ ల ను మరియు ఈ కుబేర్లో పెండింగ్లో ఉన్న బిల్లులు అన్నిటిని తక్షణమే మంజూరు మంజూరు చేసి వెంటనే ( పి ఆర్.సి) ని అమలు చేసి సకాలంలో మంజూరు. చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఆదర్శ పాఠశాల పెద్దాపురం,నాంపల్లి, దామెర, గట్ల మల్లేపల్లి, మహమ్మదాపురం,గానుగపల్లి పెద్దాపురం, నేరెళ్లపల్లి, తుంగపాడు, తిరుమలగిరి, కేతేపల్లి మొదలైన పాఠశాలల్లో ఉపాధ్యాయులకు యుటిఎఫ్ సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి కస్పరాజురాజ వెంకన్న, ఉపాధ్యక్షులు కృష్ణవేణి, కోశాధికారి శ్రవణ్ కుమార్, ఎఫ్. డబ్ల్యూ.ఎఫ్ కన్వీనర్ యాదయ్య, సీనియర్ నాయకులు లక్ష్మణ్ మోడల్ స్కూల్ జిల్లా బాధ్యులు, వెంకటేశ్వర్లు, కస్తూరిబా స్పెషల్ ఆఫీస ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హాస్టల్ పైనుంచి దూకి.. విద్యార్థిని ఆత్మహత్య

**అక్షిత ప్రతినిధి,చౌటుప్పల్:**

చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట లోని జ్యోతిరావు పూలే బాలికల ప్రభుత్వ పాఠశాలలో సోమవారం తెల్లవారుజామున తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది.జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన పూరబాయి సంధ్య(11) అనే ఐదో తరగతి విద్యార్థిని వసతి గృహం 4వ అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్యకు చేసుకుంది.పాఠశాల సిబ్బంది సోమవారం ఉదయం 7 గంటలకు విద్యార్థులకు "రోల్ కాల్" చేసే సమయంలో సంధ్య ఆత్మహత్య విషయం వెలుగులోకి వచ్చింది.పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి,చౌటుప్పల్ పోలీస్ ఇన్స్పెక్టర్ జి.మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జోగులాంబ గద్వాల జిల్లా,మల్దకల్ మండలం,విఠలాపురం గ్రామానికి చెందిన పరశురాములు,జయమ్మ దంపతులకు నలుగురు అమ్మాయిలే సంతానం.సంధ్య చిన్న కూతురు.తమ కూతురు సంధ్యను మంచి చదువులు చదివించాలనే తపనతో చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రభుత్వ బీసీ బాలికల గురుకుల పాఠశాలలో చేర్పించారు.గత ఏప్రిల్ 19న అడ్మిషన్ తీసుకున్నారు.ఈ నెల 5న పాఠశాలకు హోమ్ సిక్ హాలిడేస్ ప్రకటించారు.సంధ్య సహా పాఠశాల విద్యార్థులంతా తమ స్వగ్రామాలకు వెళ్లిపోయారు. ఇళ్లకు వెళ్లిన విద్యార్థులంతా ఈ నెల 13న తిరిగి వసతి గృహానికి వచ్చేశారు.సంధ్యను కూడా అదేరోజు ఆమె తల్లి జయమ్మ హాస్టల్ వద్ద వదిలేసి వెళ్లింది.తోటి విద్యార్థులంతా నిద్రలోకి జారుకున్నాక సంధ్య వసతి గృహం నాలుగో అంతస్తు టెర్రస్ పైకి ఎక్కి కిందకు దూకింది.ఆ ప్రాంతంలో బండ రాళ్లు ఉండటంతో తలకు బలమైన గాయాలు తగిలి సంధ్య అక్కడికక్కడే మృతి చెందింది.విషయం తెలుసుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి విద్యార్థిని తల్లిదండ్రులకు,చౌటుప్పల్ పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 15 జూలై 2025 పేజీలు : 8


శ్రీమద్ భాగవతం సినిమా నిర్మాణాన్ని చేపట్టడం చాలా సంతోషంగా ఉంది



వార్త 8లో

# రేషన్ కార్డులు... చారిత్రాత్మకం

## గోదావరి జలాలతో తుంగతుర్తిని సస్యశ్యామలం చేస్తా

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి




వార్త 2లో




## పాఠశాల విద్యార్థులకు స్కూల్ షూస్ సాక్స్ పంపిణీ

వార్త 8లో



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వక కలిసిన మర్రి నిరంజన్ రెడ్డి

వార్త 8లో

## ఆర్థిక సహాయం అందజేత

కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ నాయకుడు కెప్టెన్ వెంకటి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా వారిది నిరుపేద కుటుంబం కావడంతో సోమవారం గ్రామంలోని ట్రాక్టర్ యూనియన్ సభ్యులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో చౌడం హనుమంతరావు, గోపు సైదులు, ఊపి, ముట్టేని సతీష్, పిట్టల సైదులు, వేమ సైదులు, జానయ్య, పత్తిపాక శేఖర్, వీరబాబు, భాష బోయిన గోపి, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# పోటీతోనే లక్ష్య సాధన

## ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి

**మిర్యాలగూడ జూలై 14 అక్షిత ప్రతినిధి :**

విద్యార్థులు జ్ఞాన సముపార్జనలో ఒకరితో ఒకరు పోటీపడినప్పుడే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్గిరెడ్డి బీమార్జున రెడ్డి పేర్కొన్నారు. కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు జరిగిన అవగాహన సదస్సుకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ కళాశాలకు పిఎంఉష నిధుల ద్వారా అన్ని సదుపాయాలతో కూడిన నూతన భవనం, ఆధునిక పరికరాలతో కూడిన కంప్యూటర్ ల్యాబ్ సమకూరాయని, విద్యార్థులు కళాశాలలోని వనరరులను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. స్వీయ క్రమశిక్షణ ద్వారానే ఇదంతా సాధ్యమని, ప్రతిఒక్క ...మిగతా 2లో






## ఘనంగా ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలు

వార్త 8లో

# రేషన్ కార్డులు... చారిత్రాత్మకం

## గోదావరి జలాలతో తుంగతుర్తిని సస్యశ్యామలం చేస్తా

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి

**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:**

రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీ తో పాటు, 26 లక్షల మంది పేర్లను రేషన్ కార్డులలో చేర్చడం ద్వారా 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం అందించనున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ,సన్న బియ్యంతో అన్నం పెట్టాలన్న ఆలోచన రాలేదని చెప్పారు. 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని, 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని ,తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసాని ఇచ్చి రైతుల ఖాతాలో జమ చేసామని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు, 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. మహిళా సాధికారతలో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాలలోని ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు ఇస్తున్నామని ,21 వేల కోట్ల రూపాయలను జీరో వడ్డీతో బ్యాక్ రుణాలు ఇప్పించామని, 6500 కోట్ల రూపాయల ఉచిత బస్సు ప్రయాణానికి ఆడబిడ్డ కానుకగా ఇచ్చామని ,600 బస్సులను కొనుగోలు చేసి మహిళాల ద్వారా ఆర్టీసీకి కిరాయికి ఇప్పించేలా వారిని యజమానులను చేసామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడమే కాకుండా, మహిళల ద్వారానే సోలార్ విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేసే విధంగా 1000 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు ఆడబిడ్డలకి ఇచ్చి కోటీశ్వరులు చేయనున్నామని, జిల్లా కేంద్రాల్లో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు నడిపించి రిలయన్స్ అంబానీ లాగా పోటీపడేలామని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పాఠశాలలకు కూరగాయలు, వంట సరుకులు అందించే పనులను విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనులను వారికే అప్పగించామని, ఉపాధ్యాయుల హాజరును తీసుకునే పనిని కూడా వారికి అప్పగించమన్నారు. రెండున్నర సంవత్సరాలు పూర్తయ్యేలోపు లక్ష మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి. వెల్లడించారు. తుంగతుర్తి నియోజకవర్గానికి దేవాదుల ద్వారా గోదావరి జిల్లాలు తీసుకువచ్చి సస్యశ్యామలం చేస్తామని, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి ,బుణ్యాధి గాని కాలువలను పూర్తి చేస్తామని తెలిపారు .త్వరలోనే రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు రానున్నాయని, తమ ప్రభుత్వం దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఏకైక రాష్ట్రమని, 100 ఎండ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో జనగణన ,కులగనున చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామని ,స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రతిష్టాత్మకమైన సన్న బియ్యం పథకం తో పాటు, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషమని అన్నారు. గత పదేళ్లలో ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని,తాము 80% జనాభా కి సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్నామని అన్నారు.

దేవాదుల ప్యాకేజీ– 6 పనులు ఆగిపోయాయని, తుంగతుర్తి, పాలకుర్తి ,స్టేషన్ ఘనపూర్ ,వర్ధన్నపేట నియోజకవర్గాలకు 200 కోట్లు మంజూరు చేయాలని కోరారు. కేతిరెడ్డి ఫీడర్ ఛానల్ పూర్తికి నిధులు మంజూరు చేయాలని, రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో గత వానాకాలం ,యాసంగి సీజన్లో కలిపి రెండు కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించామని, నీటిపారుదల విషయంలో తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ,రాష్ట్ర ఎస్సీ,, ఎస్టీ ,మైనార్టీ శాఖల మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల పంపిణీ తో పేదల కళ్ళల్లో సంతోషం కనబడుతున్నదని, బీసీలకు 42% రిజర్వేషన్, ఎస్సీల వర్గీకరణ ,సన్న బియ్యం పంపిణీ, 60 వేల మందికి కొత్త ఉద్యోగాలు కల్పన వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం రైతాంగ పోరాటానికి ,రజాకార్ల వ్యతిరేక పోరాటానికి అడ్డా అని ,తుంగతుర్తిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, బిక్కేరు వాగుకు బ్రిడ్జి మంజూరు చేశామని, అడ్డగూడూరు బోల్లోని గూడెం రహదారిని మంజూరు చేసామని తెలిపారు .12000 కోట్లతో హ్యామ్ రోడ్లు, 17వేల కోట్లతో పంచాయతీరాజ్ రహదారులను మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి హ్యామ్ విధానంలో



నిర్మించేలా చేపట్టనున్నామని మంత్రి తెలిపారు. శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహన్ మాట్లాడారు . కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ 13 గ్రామాలకు ఎస్సారెస్పీ దేవాదుల ద్వారా సాగునీరు ఇవ్వాలని, అలాగే ఎస్ఆర్ఎస్పీ ద్వారా చెరువులకు నీరు వెళ్లేందుకు కాలువలు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు . ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అంతేకాక 49 కోట్ల 50 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళలకు అందజేశారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రితెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ 1170.00 లక్షలతో 10వేల ఎ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలకు, అడ్డ గూడూరు లో 11.25 కోట్లతో నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలకు, 5.30 కోట్ల విద్యా శాఖ నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, , ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డోర్నకల్ శాసనసభ్యులు డిప్యూటీ స్పీకర్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్, పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి, శంకర్ నాయక్, లక్ష్మారెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# పోటీతోనే లక్ష్య సాధన

## ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థి బాధ్యతను తెలుసుకొని నడుచుకోవాలన్నారు. ఎన్ఎస్ ఎస్ సమన్వయాధికారి శివకృష్ణ మాట్లాడుతూ ప్రతిఒక్కరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఎన్సిసి. ఆఫీసర్ నరేష్ మాట్లాడుతూ దేశరక్షణకు విద్యార్థులు ముందు వరుసలో నిలబడాలన్నారు. ఐక్యుఏసి సమన్వయకర్త నాగరాజు మాట్లాడుతూ కళాశాలకు మంజూరైన అన్ని వసతులను విద్యార్థులు ఉపయోగించుకున్నప్పుడే వారు నేటి పోటీ ప్రపంచంలో నెగ్గుకురాగలరన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## –జేసికి లంబాడి హక్కుల పోరాట సమితి నంగారా బేరి రాష్ట్ర అధ్యక్షుడు భద్రు నాయక్ వినతి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ సోమవారం జాయింట్ కలెక్టర్ కు లంబాడి హక్కుల పోరాట సమితి బి నంగారా బేరి (ఎల్ హెచ్ పి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన చాలా కేసులు నిర్వీర్యం చెందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రేరేపిత కేసులు మాత్రం రిమాండ్ వరకు పోతున్నాయని తెలిపారు. అసలైన పేద వర్గాల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు ఫాల్స్ కేసులుగా పోలీసు అధికారులు తేల్చిపడేస్తున్నారని విమర్శలు ఆరోపణలు వస్తున్నాయని వీటిపై దృష్టి సారించి తగిన న్యాయం చేకూర్చాలని కోరారు. అదేవిధంగా తండాలను గ్రామ పంచాయతీలుగా



ఏర్పాటు చేసిన తరహాలోనే వాటిని రెవెన్యూ గ్రామాలుగా ప్రకటించి తండాల సమగ్ర అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసి ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. యుద్ధ ప్రతిపాదికపై ఈ అంశాలపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని సూచించారు. వినతిపత్రం సమర్పించిన బృందంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు రవీందర్ శ్రీనివాస్ నాగేందర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 142 ఫిర్యాదులు

## కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 142 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, , రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశం లో వివిధ అంశాలపై సూచనలు చేశారు.గ్రామ పరిపాలన అధికారుల నియామకానికి ఆసక్తి ఉన్నవివిధ శాఖలలో పనిచేస్తున్న మాజీ వి అర్. ఓ లు,వి. అర్. ఏ లు వి. ఏ. ఓ లు వారు ఈ నెల 16 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలియ చేయాలని జిల్లా అధికారులకు కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా చేపట్టి వందకు వంద శాతం లక్ష్యాలను సాధించే దిశగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్లో ఉన్న కోర్టు కేసులకు సంబంధించిన వివరాలను సమర్పించాలని, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## ఖమ్మం జిల్లా క్రెడాయ్ అసోసియేషన్ అధ్యక్షులుగా బండి కిషోర్ ఏకగ్రీవం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా క్రెడాయ్ అధ్యక్షులు గా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన బండి జయకిషోర్.హెూటల్ యస్ పార్క్ నందు రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ తో ప్రమాణస్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఇందులో బాగంగా ఖమ్మం పట్టణప్రముఖులు బ్యాంకు ఉన్నతా అధికాలు బిల్డర్ లు బండి కిషోర్ ని ఘనంగా సన్మానం చేసి పలువ్నురు వక్తలు కిషోర్ ని ప్రశంసించారు.న్యాయ శాస్త్రం లో పట్టభద్రుడైన కిషోర్ గడిచిన ఇరువైఐదు సంవత్సరాలుగా నిర్మాణరంగంలో సేవలు అందిస్తున్నారు. నాణ్యమైన కనస్ట్రక్షన్ తో పాటు విలువలతో కూడిన వ్యాపారం చేయాలని నిర్మాణ రంగంలో ఎంతో మార్పు కు శ్రీకారం చుట్టారు బండి కిషోర్. బిల్డర్స్ సమస్యలను పరిష్కరిస్తూ ఈ రంగంలో అనుబందంగా ఉన్న వృత్తులను వ్యాపార్నులను కార్మికరంగాన్ని ప్రోత్సాహిస్తు రాష్ట్రం లోనే ఖమ్మం జిల్లా క్రెడాయ్ ని ఉన్నత శిఖరాలకు తీసుకుని వెళ్ళడంలో బండి కిషోర్ పాత్ర ప్రశంసనీయం.ఖమ్మంలో ప్రాపర్టీ షోలు నిర్వహించి నిర్మాణరంగానికి ఒక వన్నేతీసుకొని వచ్చి ఖమ్మం పట్టణం ఖ్యాతి తెలంగాణ రాష్ట్రానికి చూపించి మన్ననలు పొందారు.అంతేకాదు ఇంటినిర్మాణంలో వ్యాపారం చేయడం ముఖ్యం కాదు సమాజసేవలో మేము సైతం ముందు ఉంటాముఅని ఇటీవల మున్నేరు వరదల్లో ఖమ్మం తల్లడిలినప్పుడు తక్షణమే స్పందించి మొట్టమొదటి గా అసోసియేషన్ తమ వంతు సహాయంగా నీరు ఆహారం దుస్తులు వస్తువులు వంటసామగ్రి ప్రతీఒక్కరి బాదిత కుటుంబానికి అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకొని జిల్లా మంత్రులుఉన్నత అధికారుల మన్ననలు ప్రశంసలు అందుకొంది ఖమ్మం జిల్లాక్రెడాయ్. దీనిలో భాగంగా నే బండి కిషోర్ సేవలను పరిగణనలోకి తీసుకుని తిరిగి మూడవసారి అద్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శి గా చెరుమిల్లి వెంకటేశ్వర రావు కోశాధికారి గా వేములపల్లి నగేష్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా పల్లెర్ల రమేష్ రాష్ట్ర యూత్ సెక్రటరీ గా కొదుమూరి ఉమేష్ జిల్లా కమిటీ ని ఎన్నుకొన్నారు. ఖమ్మం పట్టణ ప్రముఖ ఇంజనీర్ వ్యాల్యువర్ బోళ్ళ.ప్రభాకర్ రెడ్డి ఎల్ఐసి ఛీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ లోడిగ వెంకన్నయాదవ్ బండి కిషోర్ ను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమం మొత్తాన్ని ఆర్య వైశ్య సంఘము ప్రముఖులు కొప్పునరేష్ జిల్లా కమిటీ ని ప్రమాణస్వీకారం చేయించారు.



## కిసాన్ కాంగ్రెస్ ను గ్రామీణ ప్రాంతం నుండి బలోపేతం చేయాలి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

కిసాన్ కాంగ్రెస్ ను గ్రామీణ ప్రాంతం నుండి బలోపేతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గ ప్రసాద్ అన్నారు. సోమవారం నాడు సంజీవరెడ్డి భవన్ లో జరిగిన కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలన్నిటిని ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని రైతుల కోసం ఇంకా ముందు ముందు అనేక పథకాలు ప్రవేశపెడతారని రాష్ట్రంలో పామాయిల్ సాగు కూడా పెంచాలని ప్రయత్నిస్తున్నారని ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్టు వల్ల సస్యశ్యామలం అవుతుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో త్వరలో జరిగే గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరం కల్లా గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులను అదేవిధంగా మండల కిసాన్ కాంగ్రెస్ కమిటీలను పూర్తి చేయాలని ఆదేశించారు. పార్టీలో కష్టపడి పని చేసే వారికి తప్పకుండా నామినేటెడ్ పదవులు ఇస్తామని కిసాన్ కాంగ్రెస్ కూడా ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ ముదిగొండ నేలకొండపల్లి కల్లూరు వేంసూరు కారేపల్లి వైరా మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లూరి భద్రారెడ్డి భూక్య చిన నాయక్ శీలం బ్రహ్మారెడ్డి గాదె ప్రసాద్ కడియాల సుధాకర్ చింతనిప్పు మాధవరావు గుత్తా గంగయ్య మూడుముంతల గంగరాజు ప్రతిభారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ నలుదిక్కులా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోందని అన్నారు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ సోమ వారంరోజు జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి,కొండాపూర్,లింగంపల్లి,హాఫీజ్ పెట్,మియాపూర్ మరియు మాదాపూర్ డివిజన్ పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మౌలికవసతుల అభివృద్ధి పనుల గురించి అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,నవీన్, రాము,శ్రీనివాస్,కిరణ్,ప్రశాంత్ నాయకులు, ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# గురుకుల కళాశాలలో వెంటనే స్పాట్ అడ్మిషన్లు నిర్వహించండి

**తెలకపల్లి జులై 14 ( అక్షిత ప్రతినిధి)**

10వ తరగతి ఫలితాలు వెల్లుడంచి దాదాపుగా మూడు నెలలు వస్తున్న గురుకుల కళాశాలలో పూర్తిస్థాయిలో అడ్మిషన్లు కాలేదని నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన ఆన్లైన్ అప్లికేషన్స్ లలో కులం,ఆదాయం సర్టిఫికెట్లను తప్పనిసరిగా ఉండాలని నిబంధన ద్వారా చాలామంది విద్యార్థులు కులం ఆదాయం సర్టిఫికెట్లు ఆలస్యం రావడం వల్ల ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకోలేదని తెలియజేశారు.. ఆ విద్యార్థులందరికీ స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా గురుకులంలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తెలకపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ కి వినతి పత్రం అందజేశారు..ఈ




కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా సోషల్ మీడియా నాయకులు సంపత్ కుమార్, తెలకపల్లి టౌన్ ఉపాధ్యక్షులు బల్మూర్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,కోశాధికారి సివిగారి లక్ష్మయ్య,పవన్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ జిహెచ్ఎంసి కమిషనర్ కి వినతి పత్రం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

బోనాల పండుగ పురస్కరించుకొని మక్తా మహబూబ్ పేట్ మీది కుంట కట్ట మైసమ్మ దేవాలయము చాలా పురాతనమైనది . మహా శక్తి గల అమ్మవారి దేవాలయం గత 18 సంవత్సరాల క్రితం పునర్నిర్మాణం చేయడం జరిగింది. ప్రతి బోనాల పండుగకు మియాపూర్, జెపి నగర్, నాగార్జున ఎన్ క్లేవ్, బి కే ఎన్ క్లేవ్, రెడ్డి కాలనీ, మరియు చుట్టుపక్కల కాలనీల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తారు కాబట్టి చెరువు కట్ట నుండి ఆ ప్రాంతంలో రోడ్డు మీద ఇరువైపులా గడ్డి, పిచ్చి మొక్కల ను తొలగించి శానిటేషన్ పనులు చేపించవలసినదిగా కోరి. ఆలయ కమిటీ చైర్మన్ ఆర్.కృష్ణ పటేల్ గౌడ్, అలయకమిటీ సభ్యులు పాపిరెడ్డి, బాబు గౌడ్ వినతి పత్రం అందజేసినారు.




# జీడిమెట్లలో కల్తీకల్లు కలకలం

## కల్లు తాగి అస్తవస్థకి గురైన భార్య భర్తలు

**అక్షిత న్యూస్ / గాజులరామరం :**

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి కుత్బుల్లాపూర్ రామ్ రెడ్డి నగర్ కల్లు దుకాణాల్లో క్రితం రోజు తెచ్చుకున్న కళ్ళు ప్యాకెట్లు మరుసటి రోజు తాగటం వలన కళ్ళు తిరిగి అడ్డం పడ్డ దంపతులు. కల్లు దుకాణం నుంచి తెచ్చుకున్న ప్యాకెట్ కల్లును తాగిన దంపతులకు కాళ్లు చేతులు లాగడం, కరెంట్ షాక్ లాగా కొట్టడం వంటి లక్షణాలు కనిపించడంతో గాంధీ హాస్పిటల్ లో చేరిన బాధితులు. నిజామాబాద్ జిల్లా భూపాల్ మండలం మంచి గ్రామానికి చెందిన లచ్చిరాం, సాక్రే బాయ్ భార్యా భర్తలు.. వీరు గాజులరామారంలో ఉంటున్న కూతురు రేఖా వద్దకు వచ్చారు. ఊరిలో కల్లును సేవించే అలవాటు ఉన్న వీరు స్థానికంగా ఉన్న కల్లు దుకాణం నుంచి కల్లు ప్యాకెట్లను తెచ్చుకొని మరసటి రోజు సేవించారు. కొద్దిసేపటికి వాళ్లకు శరీరంలో అసాధారణ పరిస్థితిలు కలుగుతున్నట్లు అనిపించడంతో 108 కు ఫోన్ చేశారు. 108 సిబ్బంది చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.


### బాధితుల కూతురు తెలిపిన వివరాలు

గాజులరామారంలో నివాసముంటున్న తన కూతురు రేఖ వద్దకు వారి తల్లిదండ్రులు ఆరోగ్యం బాగాలేక వైద్యం కోసం వచ్చారు. గత శనివారం వచ్చిన తల్లిదండ్రుల ప్రవర్తనాలు పిచ్చిపిచ్చిగా చేయటం, కలలోకి కుక్కలు ఆవులు వస్తున్నాయని వారి తండ్రి కూతురుతో చెప్పారు.ఊరిలో వారికి రోజు కల్లు తాగే అలవాటు కారణంగా దగ్గరున్న కళ్ళు దుకాణంలో కల్లు ప్యాకెట్లు ఇంటికి తెచ్చుకొని తాగడం జరిగింది తర్వాత కళ్ళు తిరుగుతూ ఎటు అవుతుందని తన తల్లిదండ్రులు తెలపడంతో 108 కి ఫోన్ చేసి హాస్పిటల్ కి తరలించామని కుటుంబ సభ్యులు తెలిపారు.

క్రితం రోజు తెచ్చుకున్న కళ్ళు వలన కాదు?అని అనుమానస్పదం

జీడిమెట్ల సిఐ మల్లేష్ వివరాల ప్రకారం

బాధితులు కల్లు ప్యాకెట్లను క్రితం రోజు తెచ్చుకోవడం కళ్ళు ప్యాకెట్ సాయంత్రం సేవించిన తర్వాత కాళ్లు చేతులు గుంజటం జరిగినట్లుగా చెబుతున్నారు. ఈ విషయాన్ని బాధితులు స్వయంగా 108 అంబులెన్స్ సిబ్బందికి చెప్పటం జరిగింది. బాధితులు సేవించిన కల్లు ప్యాకెట్లు షాపూర్ నగర్ , రామ్ రెడ్డి నగర్ కల్లు దుకాణాల నుంచి తెచ్చుకున్నట్లు తెలుస్తుంది. కాగా నిల్వ ఉంచిన ప్యాకెట్ కల్లును తాగడం వల్ల లేదా ఊరిలో తాగుతున్న కల్లుకు, ఇక్కడ స్థానికంగా తెచ్చుకున్న కల్లుకు తేడా ఉండటం వల్ల సేవించిన వారికి అనారోగ్య లక్షణాలు కనిపించాయా అని బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉందని సీఐ గడ్డం మల్లేష్ తెలిపారు.



# ఘనంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్



**ఇబ్రహీంపట్నం,అక్షిత ప్రతినిధి:**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం రోజు వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్.

# తెలంగాణ జన సమితి ఖమ్మం నగర కమిటీ త్వరలో నియామకం

**-గతంలో ప్రకటించిన ఖమ్మం నగర కమిటీ రద్దు**

**-టీజేఎస్ జిల్లా అధ్యక్షులుషేక్ సర్దార్ హుస్సేన్**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ జన సమితి ఖమ్మం నగర కమిటీ త్వరలో నియామకం చేపడతామని జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ తెలిపారు. నిన్న ఖమ్మంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలల క్రితం ఖమ్మం నగర తెలంగాణ జన సమితి అడహాక్ కమిటీని పార్టీ ప్రకటించింది. అప్పుడు ప్రకటించిన అధ్యక్షుడు కార్యదర్శులు పార్టీ కార్యక్రమాలు చేపట్టకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నందున రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు ఖమ్మం నగర కమిటీని మే 29 న కోదండరాం ఖమ్మం పర్యటన రోజు కమిటీని ప్రో.కోదండరాం ఆదేశానుసారం రద్దు చేయడం జరిగింది.ఖమ్మం నగరంలో తెలంగాణ జన సమితి పార్టీకి ఖమ్మం నగరంలో ఎలాంటి కమిటీలు లేవని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ ఓ ప్రకటనలో తెలిపారు. త్వరలోనే ఖమ్మం నగర టీజేఎస్ నూతన కమిటీ నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి జిల్లా ఉపాధ్యక్షుడు భట్టు రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అంబుజా సిమెంటు పరిశ్రమ నెలకొల్పాలని చూస్తే సహించేది లేదు

## అనుమతి కోసం ప్రయత్నిస్తే ఒక్క ఇటుక కూడా పేర్వనివ్వము

## పరిశ్రమ ఏర్పాటు చేయాలని చుస్తే మరో మహా పోరాటం తప్పదు

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య

రామన్నపేట అక్షిత ప్రతినిధి

మార్చుకుంటూ మరో అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారని అలా చేస్తే ఒక్క ఇటుక కూడా పేర్చనివ్వమని అన్నారు. ప్రజారోగ్యం దెబ్బతింటుందని భావితరాల భవిష్యత్తు ఇబ్బందిగా మారుతుందని ప్రజలంతా ఆందోళన చేసి తిప్పి కొట్టిన అంబుజా సిమెంట్ పరిశ్రమ పెట్టాలని చూస్తే పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర స్థాయిలో తిరగబడతారని అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే అంబూజ సిమెంట్ పరిశ్రమను నెలకొల్పమని బహిరంగంగా ప్రకటించేలా, కాలుష్య పరిశ్రమ నెల కోల్పకుండా చూసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికార యంత్రాంగం చొరవ తీసుకోవాలని లేని పక్షంలో ఇతర రాజకీయ పక్షాలను,ప్రజలను కలుపుకొని సిపిఎం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు బహిరంగంగా చెప్పకుండా ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య,మండల




రామన్నపేటలో అంబుజా ఆదాని సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని చూస్తే మరో మహా పోరాటం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతూ ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పవద్దని ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలంతా ముక్తకంఠంగా వ్యతిరేకించినా పరిశ్రమ ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించకుండా నిర్మాణం పేర్లు కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల నాయకులు గొరిగె సోములు,గాదె నరేందర్, నీల అయిలయ్య,నాగటి ఉపేందర్,పులి బిక్షం,తాళ్లపల్లి జితేందర్, గంటెపాక శివకుమార్, మునికుంట్ల లెనిన్,గంగాదేవి అంజయ్య,కన్నెబోయిన యాదయ్య, గుండాల ప్రసాద్, శానకొండ వెంకటేశ్వర్లు,గుణగంటి మల్లేశం, జల్లెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన చిలుక మధుసూదన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఒక ప్రయివేటు కార్యక్రమం నిమిత్తం సోమవారం మధ్యాహ్నం రామోజీ ఫిల్మ్ సిటీ కి విచ్చేసిన సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో కలసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పొట్ల చెరువు శివ కృష్ణ ఏకగ్రీవ ఎన్నిక

## ఉపాధ్యక్షులుగా పంది నరసింహ

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :

ఆదివారం రోజు భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగినది.ఈ కార్యక్రమంలో భువనగిరి, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు గుమ్మడి అంజి రెడ్డి పాల్గొని వారి ఆధ్వర్యంలో నూతన కమిటీ వేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే నీతి,నిజాయితీ, నిబద్ధత,క్రమశిక్షణ కలిగినటువంటి పార్టీ అని కొనియాడారు.ఈ కార్యక్రమం జక్కరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. టీడీపీ ఇబ్రహీంపట్నం మండల నూతన అధ్యక్షులుగా పొట్ల చెరువు శివకృష్ణ, ఉపాధ్యక్షుడిగా పంది నరసింహ, కార్యనిర్వాహక కార్యదర్శిగా దాసు గౌడ్,ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల నరేష్ ఎన్నికయ్యారు.మెట్టు దామోదర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. టీడీపీ నాయకులు పొట్ట శంకర్,హరి శంకర్, పొప్పల అంజయ్య,రాకేష్,శంకర్,కప్పరి అంజయ్య, జంపాల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# బహుజనగణమన పుస్తక ఆవిష్కరణ

కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడలోని పెన్షనర్స్ భవనంలో కోదాడ రచయితల సంఘం,రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కోదాడ వాసి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు, కవి జూలూరు గౌరీ శంకర్ రాసిన దీర్ఘ కవిత "బహుజన గణ మన" పుస్తక ఆవిష్కరణ జరిగింది. కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు, కవి, విమర్శకులు "బెల్లంకొండ ప్రసేన్" పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బీసీల కవితాత్మక తాత్విక నినాదమే బహుజన గణ మన అని, అందరూ ఏకం కావాలనీ గౌరీ శంకర్ దీర్ఘ కవిత ద్వారా పిలుపు నిచ్చారన్నారు. ఈ ప్రపంచం మనది కాదని, మన ప్రపంచాన్ని మనమే నిర్మించుకోవాలని, ఇది ఒక బహుజన స్వాతంత్రోద్యమ పిలుపు అని ఆయన అన్నారు. బీసీల చట్టబద్ధ హక్కులను రాజ్యాంగ సాక్షిగా వాటా పొందే దాకా విశ్రమించొద్దని, సామూహికంగా చెప్పటమే బహుజనగణ మన అని అన్నారు. ఇది జ్ఞాన యుద్ధం అని, సమన్యాయం కోసం చేసే పోరాటమని, బీసీలకు రాజ్యాధికారలక్ష్యమే ప్రధాన అంశంగా ఈ దీర్ఘ కవిత కొనసాగిందన్నారు.ఈ కార్యక్రమానికి స్వాగత పలుకులు కోదాడ రచయితల సంఘం అధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి పలుకగా, రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య సభాధ్యక్షత వహించారు. కె. ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు లెక్చరర్,కవి వేముల వెంకటేశ్వర్లు గౌరీ శంకర్ కవిత్వాన్ని పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.సరికొండ నరసింహరాజు,పందిరి రఘు, వరప్రసాద్,గడ్డం నర్సయ్య, బి. ఆర్. కె.మూర్తి, వేముల కోటయ్య, ఏ. వీరబాబు, నరసయ్య, పొట్ట జగన్నాథం, బిక్షం, సిరంగి నరసింహారావు కవులు రిటైర్డ్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**





జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి,ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి , హౌసింగ్ పీడీ గణపతి పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ నిర్లక్ష్యం చేయకుండా త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 150 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 58, పిడి హౌసింగ్ 25, జి డబ్ల్యూ ఎం సి 13 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 54 స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలతో వచ్చిన బాధితులకు కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక రికార్డ్ నిర్వహిస్తూ సమస్యలు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేయాలని సూచించారు. ఇందులో దేశాయిపేటకు చెందిన స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు పాలడుగుల నిర్మల, డాక్టర్ సురేందర్ లు పలు సమస్యలు పై ఫిర్యాదు చేశారు అందులో, దేశాయిపేటలో మూడు నాలుగు ప్రాంతంలో అప్పటి రాజ్యసభ సభ్యుడు నంది ఎల్లయ్య నిధుల నుంచి నిర్మించిన గ్రంథాలయం స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించగా మునిసిపల్ సిబ్బంది దానిని చీపిర్లు వేసుకోవడం కోసం ఉపయోగిస్తూ గ్రంథాలయం నిర్వహించకుండా చేస్తున్నారని దీని పట్ల గ్రంథాలయ సంస్థ నిర్లక్ష్యం కూడా ఉన్నదని దీనిపై తక్షణమే స్పందించి గ్రంథాలయ నిర్వహణకు చర్యలు చేపట్టాలని అంతేకాకుండా, సాంఘిక సంక్షేమ హాస్టల్ శిథిలావస్థకు చేరడం, మైనారిటీ షాదీ ఖానా పేరిట నిర్మించిన భవనం ఉపయోగం లోకి తీసుకురావడం, నెహ్రూ మెమోరియల్ హై స్కూల్ టీచర్లు లేకపోవడంతో మూసివేత దశకు రాగా జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ ను పిలిచి పాఠశాల సక్రమ నిర్వహణకు ఉపాధ్యాయులను నియమించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జనావాస ప్రాంతాల్లో నగరం లో విసర్జిస్తున్న చెత్తను దేశాయిపేటలో డంపింగ్ చేయడం పట్ల కొబ్బరి బోండాల వ్యర్థాలు చికెన్ సెంటర్ల వ్యర్థాలు జంతు కళేబరాలు వంటివి ఎస్సారెస్పీ కెనాల్ వద్ద వేస్తూ ఉండడం పట్ల సంబంధిత అధికారులకు తక్షణమే చర్యలు తీసుకొని జనావాస ప్రాంతాల్లో ఇటువంటివి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే శిథిలావస్థలో ఉన్న వరంగల్ తహసిల్దార్ కార్యాలయం కోసం బిల్డింగ్ మార్పు చేయాలని అన్ని సౌకర్యాలు ఉన్న బిల్డింగ్ లో తైసిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సీకేఎం కళాశాలలో చదువుతున్న డిగ్రీ బాలుర కోసం శిథిలమైన సాంఘిక సంక్షేమ హాస్టల్ భవనం నిర్మాణం పరిశీలించాలని దానిని మరమ్మత్తులు చేయించి ఉపయోగం లోకి తీసుకురావాలని అన్నారు. అలాగే ఉమ్మడి జిల్లా గా ఉన్నప్పుడు బాల కార్మిక సంస్థ ఆధ్వర్యంలో పనిచేసిన ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించే అవకాశం ఉండగా అప్పటి అధికారులు చెల్లించలేదు కాబట్టి ఆ బడ్జెట్ సంబంధించిన వివరాలను విచారణ చేయనున్నారు. అలాగే జిల్లా సాక్షరత సమితి వయోజన విద్య ఆధ్వర్యంలో 1998 నుంచి ప్రేరకులుగా పనిచేసిన వారి నుండి సుమారు 1500 గ్రామాల 200 ఆమ్లెట్ గ్రామాల నిధులు ఫిక్స్ డిపాజిట్ల రూపేనా ప్రేరేకుల జమ చేయగా ఇన్నేళ్లు గడుస్తున్నా ఆ డిపాజిట్ల ముచ్చట ప్రశ్నార్ధకంగా మారిందని దీనిపై విద్యాశాఖ అధికారులకు తక్షణం విచారణ చేయవలసింది గా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో పారిశుద్ధ్య మంచినీటి దోమల బెడద వంటి అనేక సమస్యలు తరచూ వస్తున్నాయని వీటిపై నగరపాలక సంస్థ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యం సంక్షేమం ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, డిబిసిడివో పుష్పలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖల అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం కావాలి...!

### క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి కాగానే సమాచారాన్ని దరఖాస్తుదారునికి తెలియజేయండి...!!

### ఒకే సమస్య పైన పలు మార్లు గ్రీవెన్స్ కి రాకుండా చూడాలిసిన బాధ్యత అధికారులదే...!!!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రజావాణి లో వచ్చే దరఖాస్తు లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన.. ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఒకే సమస్య పైన పలు మార్లు వినతిని సమర్పించకుండా... ఎప్పటికప్పుడు గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తు లకు సంబందించి క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి కాగానే...తీసుకున్న నిర్ణయన్ని సదరు వ్యక్తి కి సమాచారాన్ని చేరవేయాలన్నారు. లేనిచో మళ్ళీ అదే సమస్య పైన వినతి సమర్పించేందుకు గ్రీవెన్స్ కి ప్రజలు రావలిసిన అవసరం ఏర్పడుతుందన్నారు... పదే పదే గ్రీవెన్స్ కి వచ్చి ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని... వారి సమస్య పరిష్కారం జరిగే తీరును వివరించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈనాటి గ్రీవెన్స్ లో వచ్చిన కొన్ని వినతుల వివరాలు.... దేవరప్పుల మండలం బంజర గ్రామానికి చెందిన ఆలేటి సోమయ్య అనే వ్యక్తి తన వ్యవసాయ భూమిని అతని కుమారులు మోసపూరితంగా వారి పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఈ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయమని వినతి సమర్పించాడు. లింగాల గణపురం మండలం చెందిన గండి వెంకటయ్య తనకు గృహ జ్యోతి పథకం అమలు పరచాలని కోరాడు. జనగామ కు చెందిన సత్యనారాయణ అనే దివ్యాంగుడు తనకు డబల్ బెడ్ రూమ్ ఇప్పించమని దరఖాస్తు సమర్పించాడు. జనగాం మండలం పెంబర్తికి చెందిన కేశవరెడ్డి అనే వ్యక్తి తనకు చెందిన 36 గుంటల మిగులు భూమికి సంబంధించి పాస్ బుక్ ని మంజూరు చేయాలని



కోరాడు. చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన ఎడ్ల రజిత అనే మహిళ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించమని కోరింది. బచ్చన్నపేట మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన మల్లారెడ్డి అనే వ్యక్తి తనకు రేషన్ కార్డు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నాడు. రఘునాథపల్లి మండలం అశ్వరావు పల్లి గ్రామానికి చెందిన స్వామి అనే వ్యక్తి.. తన భూమికి సంబంధించిన ఫిజికల్ రిపోర్టును పునః పరిశీలించాలని వినతి సమర్పించాడు. పాలకుర్తి మండలం దర్దేపల్లి గ్రామానికి చెందిన సుజాత మహిళ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించమని కోరింది. ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, ఆర్డివో లు, కలెక్టరెట్ ఏవో, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమం

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

స్థానిక కొల్లు లక్ష్మీ నరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ అధ్యక్షతన మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య గారి ఆదేశానుసారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఇటీవల శిక్షణ పొందిన స్థానిక కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా. కొల్లు శ్రీనివాస్ చేత ప్రొజెక్టర్ సహాయంతో మాదక ద్రవ్యాల ఉపయోగం వలన కలిగే దుష్ప్రభావాలు, పర్యవసానాలను వివరించడంతో పాటు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్లు డాక్టర్ జాన్ పాషా, కర్నాటి శ్రీధర్ లు మరియు అధ్యాపకులు కృష్ణ,మహేష్, ఈశ్వర్, ఉపేందర్, వేంకటేశ్వర రావు,నగేష్,మదాం ౼,శ్రీనివాసరావు,ధనుంజయ,తేజ శ్రీ, మణి,హేమ,శైలజ తో పాటు అధ్యాపకేతర సిబ్బంది సుజాత,వెంకటేశ్వర్లు,నాగరాజు పాల్గొన్నారు.






# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...!

## పాఠశాల స్థాయి నుండే మొక్కల ప్రాధాన్యత ను తెలపాలి...!!

## అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఉపయోగపడే మొక్కలు ఉండాలి...!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





స్త్రీ, శిశు సంక్షేమ శాఖ తరపున చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పసరమడ్ల అంగనవాడి కేంద్రాల్లో మొక్కలు నాటి ప్రారంభించారు. వనమహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా... స్త్రీ ,శిశు,సంక్షేమ శాఖకు 500 మొక్కలు నాటాలన్న లక్ష్యంకి అనుగుణంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై మొక్కను నాటారు. కాలుష్య రహితంగా మారుతున్న పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని.. ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పండ్ల, ఔషధమొక్కలను నాటడం ద్వారా అంగన్వాడి కేంద్రంలకు వచ్చే పిల్లల న్యూట్రిషన్ స్థాయిని కూడా మార్పు చేయవచ్చున్నారు. అనంతరం కేంద్రంలో ఉన్న గర్భిణీలు, బాలింతలను అంగన్వాడీ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఉన్న గ్రుడ్లు, పప్పు నిల్వల నాణ్యతను పరిశీలించారు. ప్రీస్కూల్ పాఠ్యాంశాలు ఏ విధంగా బోధిస్తున్నారని... పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ ,శిశు సంక్షేమ అధికారిని ఫ్లోరెన్స్, సీడీపీఓ సత్యవతి , సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.

# నిరాదరణకు గురైన మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ

## జిల్లా న్యాయ సేవా సాధికారత సంస్థ కార్యదర్శి క్షమా దేశ్ పాండే



**వరంగల్, అక్షిత బ్యూరో:**

సోమవారం ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ వారి సహకారంతో రుద్రమదేవి మహిళా మండలి ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన నిరుపేద మహిళలకు మగ్గం శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యతిథి గా విచ్చేసిన హనుమకొండ జిల్లా న్యాయ సేవ సాధికారత సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే మాట్లాడుతూ సమాజంలో అనేక వర్గాల్లో విద్యా, ఉపాధి, ఉద్యోగ ,అవకాశాలు లేవని దాని ద్వారా కుటుంబ పోషణ ,వారి అభివృద్ధి అనేది కష్టతరంగా మారిందని కాబట్టి నిరాదరణ గురైన మహిళలకు ,నిరుపేద మహిళలకు ఇటువంటి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను అందించి వారి ఆర్థిక పురోగతికి ఎంతగానో సహకారం అందించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ సభ్యులు డా,కే అనిత రెడ్డి,ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్,సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# మండలంలో జోరుగా ఇందిరమ్మ ఇండ్లు..

**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**



పేదలకు వరమైన ఇందిరమ్మ ఇండ్ల పథకంటీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి నంగునూర్ మండలం లో దేవులపల్లి యాదగిరి చేతుల మీదుగా జోరుగా ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజలు చేశారు. నంగునూర్ మండల కేంద్రం తో పాటు పాలమాకుల గ్రామం లో సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు చేశారు. అనంతరం యాదగిరి మాట్లాడుతు డబులు బెడ్ రూములు ఇస్తామని నమ్మించి మోసం చేసి కెసిఆర్,పదేండ్ల పాలనలో ఇండ్లు లేని పేదల నిరుపేదలకు,ఇందిరమ్మ ఇండ్ల పథకం వరంగా మారిందన్నారు. ఇంత మంచి పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో చెలికాని యాదగిరి, గౌరబోయిన సంపత్ కుమార్, కరెడ్ల వెంకట్ రెడ్డి, విక్రమ్ రెడ్డి,సాదుల పవన్,భాస్వరాజు రాములు,చేర్యాల బాలయ్య, రాగుల పాల్గొన్నారు.

# చినుకు జాడ కోసం రైతన్నల ఎదురుచూపులు

## వర్షపాతం నమోదు కాకపోవటంతో నిరాశల్లో మెట్టపంట రైతులు

**చింతలపాలెం /అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా ఉమ్మడి మండలాలలో వాణిజ్య పంటలు పండించే వాటిల్లో చింతలపాలెం, మేళ్లచెరువు మండలాలు ప్రఖ్యాతిగాంచినవి. జిల్లా వ్యాప్తంగా వర్షపాతం నమోదు ఎక్కడో ఒకచోట తప్ప ఎక్కడ అత్యధిక వర్షపాతం నమోదైన దాఖలు లేవు. ప్రస్తుతానికి మెట్ట ప్రాంత పంటలు పండించే పత్తి మిర్చి వాణిజ్య పంటలు పండించే రైతులు జూన్ చివరి వారంలో కురిసిన వర్షానికి విత్తనాలు విత్తుకోగా సగం విత్తనాలు మొలకలు ఎత్తగా మరికొంత పారకపోవడం జరిగిందని విత్తనం విత్తిన కాడ నుంచి ఇప్పటివరకు వర్షాలు పడకపోవడంతో మొక్కలు చనిపోతున్నాయని , ఇన్ని సంవత్సరాల నుంచి విత్తనం విత్తినాక ఇంత లేటుగా వర్షాలు ఎప్పుడు కురవలేదని , పోయిన సంవత్సరం మిర్చి పంటలు అత్యధిక సాగు చేసి గిట్టుబాటు ధర లేక కూలీల ఖర్చులు, పెట్టుబడులు అధికం కావడంతో రైతులు తీవ్ర నష్టాన్ని చవి చూడడంతో నిరాశ చెంది ఈ సంవత్సరం మిర్చి సాగుపై మక్కువ చూపకుండా పత్తి పంట పై ఎక్కువ ఆసక్తి చూపించడం జరిగింది. ఇప్పుడు వేల రూపాయలు వెచ్చించి పత్తి గింజలు నాటితే వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో మొలిచిన మొక్కలు చనిపోతున్నాయని వర్షాలు ఎప్పుడు కురుస్తాయా వాటిని ఎలా కాపాడుకోవాలని, ఇలాగే కరువు కొనసాగితే పెట్టిన పెట్టుబడులు తెచ్చిన అప్పులు ఎలా తీరుతాయని రైతన్నలు వర్షం కోసం నిరాశతో ఎదురుచూస్తున్నారు.



# బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ నాయకుల ముందస్తు అరెస్టు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఈ రోజు తెలంగాణ సీ.యం. తుంగతుర్తి పర్యటన సందర్భంగా కోదాడ పట్టణ పోలీసులు బిఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ నాయకులను ముందుస్తుగా అరెస్టులు చేసి కోదాడ టౌన్ స్టేషన్ కు తరలించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, అక్రమంగా ముందస్తుగా అరెస్టు చేయడాన్ని పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ తీవ్రంగా ఖండించాడు. ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీపై కక్ష పూరకంగా వ్యవహరిస్తుందని, ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని ఆయన దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి పర్యటనకు ఆటంకం కలిగించే అవకాశం ఉందనే సమాచారంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనం అని అయన అన్నారు. ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థలఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్తారని విమర్శించారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, కర్ల సుందర్ బాబు, సంగిశెట్టి గోపాల్, పిట్టల భాగ్యమ్మ, మేదర లలిత, దొంగరి శ్రీనివాస్, చింతల లింగయ్య, కాసాని మల్లయ్య గౌడ్, గొర్రె రాజేష్, వేముల వీరబాబు, నరమనేని శ్రీను,



# పాఠశాల విద్యార్థులకు స్కూల్ షూస్ సాక్స్ పంపిణీ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సోమవారం ఏవివి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులకు మట్టెవాడ సర్కిల్ ఇన్స్ పెక్టర్ గోపి, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, శ్రీరాం లు 150 మంది విద్యార్థులకు స్కూల్ షూస్ సాక్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఈ ఆటంకం రాకుండా విద్యలో రాణించాలని ఏ ఆలోచన లేకుండా విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఏకైక మార్గంగా శ్రద్ధతో విద్యను అభ్యసించాలని చెడు అలవాట్లకు అలవాటు కాకుండా తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చి భవిష్యత్తును చక్కటి మార్గాలు వేసుకునేం దుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి, విద్యాసంస్థల కార్యదర్శి డా. చందా విజయ్ కుమార్, చందా శ్రీకాంత్, పులుగం సదానందం, ఉపాధ్యాయ, బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వక కలిసిన మల్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని రామోజీ ఫిలిం సిటీ కి సోమవారం నాడు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి శాలువాతో సన్మానించిన టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మల్రి నిరంజన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్ల, భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలు

**తెలకపల్లి జూలై 14 (అక్షిత ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రంలో జనహృదయనేత పేద ప్రజల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పిలిస్తే పలికే ప్రజా నాయకుడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పెద్దలు గౌరవనీయులు శ్రీ డాక్టర్ మల్లు రవి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, కేక్ కటింగ్ చేసి, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో విద్యార్థులకు, వృద్ధులకు, పండ్లు పంపిణీ చేసి బాణాసంచా పేల్చి, సంబరాలు అంబరాన్ని అంటే విధంగా మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మొగిలి నిరంజన్,సూర్య బాలగౌడు మాజీ సర్పంచ్, మల్లేపల్లి వెంకటరెడ్డి, మైనార్టీ నాయకులు ఫరీద్, గుగ్గిళ్ళ ప్రకాష్, బాలస్వామి,కొమ్ము ఎల్లస్వామి, నాగయ్య గౌడు, వాటర్ లక్ష్మణ్, పరశురాం,అదేవిధంగా హమాలి సంఘం నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.



# శ్రీమద్ భాగవతం సినిమా నిర్మాణాన్ని చేపట్టడం చాలా సంతోషంగా ఉంది





## రామోజీ ఫిలిం సిటీ అద్భుతమైన చిత్రాలను నిర్మించడంలో అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు తెచ్చుకుంది

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

రామాయణం, మహాభారతం కథలు ప్రజలకు గొప్ప స్ఫూర్తిని చ్చినందున, సమతుల్య విధానంతో నేడు శ్రీమద్ భాగవతం సినిమా నిర్మాణాన్ని చేపట్టడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం రామోజీ ఫిల్మ్ సిటీలో శ్రీమద్ భాగవతం పార్ట్-1 సినిమా నిర్మాణ షూటింగ్‌ను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 40 సంవత్సరాల క్రితం రామాయణ సీరియల్‌లను చిత్రీకరించి టెలివిజన్‌లో ప్రసారం చేసిన రామానంద్ సాగర్ ఒక చిరస్మరణీయ వ్యక్తి అని, ఆ సీరియల్ సమయంలో ఎవరూ రోడ్లపై ఉండేవారు కాదని, అందరూ ఆ సీరియల్ చూసేవారని గుర్తు చేసుకున్నారు. ఆ సినిమాను చిత్రీకరించిన రామానంద్ సాగర్‌కు సంబంధించిన మోతీసాగర్, అమృత్ ఆకాష్ లు సోమవారం రోజు రామోజీ ఫిల్మ్ సిటీలో మహా భాగవతం పార్ట్-1 సినిమా నిర్మాణాన్ని చిత్రీకరించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. రామాయణం సీరియల్ లాగానే ఈ భాగవతం మహాభారత చిత్రం కూడా అందరి ప్రశంసలు పొంది విజయవంతంగా ముందుకు సాగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని వేళలా అన్ని సహాయ, సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీ అద్భుతమైన చిత్రాలను నిర్మించడంలో అంతర్జాతీయ స్థాయిలో కూడా మంచి పేరు తెచ్చుకుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేంరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి చలమేశ్వర్,భగవత్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ మోతీసాగర్, అమృతసాగర్ చోప్రా, ఆకాష్‌సాగర్, రామోజీ ఫిల్మ్ సిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బహు జనగణమన పుస్తకా ఆవిష్కరణ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సమాజాన్ని చైతన్య పరిచే ఆయుధం పుస్తకమని కొన్ని పుస్తకాలు సభ్యసమాజానికి మార్గదర్శకంగా ఉంటాయని అటువంటి మహోన్నత కవితా సంకలనం బహు జనగణమన అని బహుజన ఉద్యమకారులు అన్నారు. ప్రముఖ రచయిత జూలూరి గౌరీశంకర్ రచించిన దీర్ఘ కవిత సంపుటి బహు జనగణమన ను నిన్న రోడ్లు భవనాల అతిథి గృహం సమీపంలో పులే దంపతుల విగ్రహాల వద్ద ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బహుజనులు సమిష్టిగా ఉంటు రాజ్యాధికారం సాధించే దిశగా పయనించాలని బహుజన బావ జాలవాప్తిలో జూలూరి పాత్ర అ నిర్వచనీయమని సామాజిక అసమానతలు తొలగి మేమేంతో మాకంత వాటా అని బహుజనులు చైతన్య పరచడానికి ఈ పుస్తకం ఉపకరిస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కూరపాటి రంగరాజు ములుక సురేష్ ఆంజనేయులు సంగమేశ్వరరావు గజేంద్రుల నాగేశ్వరరావు ముజీబ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

